www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 277 ISSUE : 277 | బుధవారం, 4 మార్చి, 2026 WEDNESDAY, MARCH 4, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసాచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00

## రాజ్యసభ రేసులో 12 మంది



- ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం తీవ్ర పోటీ

2 లో..


# యుద్ధం తీవ్రం

- మా వద్ద భారీ ఆయుధాలున్నాయి
- వాటితో ఎన్నాళ్లయినా యుద్ధం చేయొచ్చు
- ఇరాన్ నాయకత్వంతో పాటు వైమానిక, నౌకా దళాలు తుడిచిపెట్టుకుపోయాయి
- ఇరాన్ చర్చలు కోరుతోంది.. కానీ ఇప్పటికే చాలా ఆలస్యమైందని చెప్పా: ట్రంప్
- ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు.. ఇరాన్ కొత్త రక్షణ మంత్రి మృతి!
- టెహ్రాన్, బుషెహర్ ఎయిర్‌పోర్టుల్లో విధ్వంసం.. ఒక ప్రయాణికుల విమానం ధ్వంసం
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం.. టెల్‌అవీవ్, సెంట్రల్ ఇజ్రాయెల్‌లో విధ్వంసం
- 12కు చేరిన మృతులు.. సౌదీలోని అమెరికా ఎంబసీపై డ్రోన్ దాడులు
- గల్ఫ్ దేశాల్లోని ఎంబసీలను మూసివేస్తున్నఅమెరికా.. స్వదేశానికి సిబ్బంది తరలింపు
- ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడుకొనేందుకు మద్దతిస్తాం: చైనా విదేశాంగ మంత్రి





**దుబాయ్/వాషింగ్టన్, మార్చి 3:** ఇరాన్‌పై తాము ఇంకా పూర్తిస్థాయిలో దాడులు చేపట్టలేదని, యుద్ధం ఇప్పుడే మొదలైందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. అసలైన దాడి ముందుందని చెప్పారు. తమ వద్ద అపరిమితంగా ఆయుధాలు పోగుపడి ఉన్నాయని, అవి ఇతర దేశాల కంటే మెరుగైనవని చెప్పారు. వాటితో ఎంత కాలమైనా విజయవంతంగా యుద్ధం చేయవచ్చని వ్యాఖ్యానించారు. తమపై దాడికి ఇరాన్ సిద్ధమైందని, దాంతో తామే ముందుగా దాడికి దిగామని పేర్కొన్నారు. సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో, తన ట్రూత్ సోషల్ ఖాతాలో ట్రంప్ ఈ అంశంపై మాట్లాడారు. అమెరికా వద్ద మధ్యస్థాయి, ఎగువ మధ్య స్థాయి మిగతా 2లో..



## ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు

2 లో..

- మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు



## ఎవరో చెప్పారని తప్పులు చేయొద్దు

- మీ పనితీరే మీకు రక్ష
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించకపోతే సస్పెండ్ చేస్తా
- నెలలో 10 రోజులు క్షేత్రస్థాయిలో తిరగాల్సిందే..
- కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరికలు
- వివిధ అంశాలపై అధికారులకు కీలక సూచనలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి3:

'జిల్లాల్లో మిల్లర్ల అక్రమ వ్యవహారాలు, మైనింగ్ మాఫియాపై కలెక్టర్లుగా మీరు చర్యలు తీసుకోకపోయినా, వారిపై కేసులు పెట్టకపోయి నా.. నేను మీపై చర్యలు తీసుకుంటా. తప్పు దనుకుంటే మిమ్మల్ని నేనే సస్పెండ్ చేస్తా. వాళ్లో వీళ్లో చెప్పారని, సిఫారసు చేశారని తప్పులు చేయొద్దు' అని ముఖ్యమంత్రి మిగతా 2లో..



## బోసిపోయిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు

రంగారెడ్డి, (వార్త వేదిక సూర్య)-మార్చి 3:

పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న యుద్ధ ప్రభావం అంతర్జాతీయ విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. యుద్ధం మొదలైన గత నాలుగు రోజులుగా శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే పలు విమానాలు పెద్ద ఎత్తున అవుతుండడంతో శంషాబాద్ ఎయిర్పోర్టులో ప్రయాణికులు లేక ఎయిర్పోర్ట్ మిగతా 2లో..

2 లో..





## మూసీలో అక్రమ నిర్మాణాలు కూల్చాల్సిందే: కవిత

- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ధర్నా

నార్సింగ్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 3:

మూసీనది మధ్యలో పెద్దలు కడుతున్న భవనాలను వదిలేసి పేదల ఇళ్లను కూల్చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గండిపేట మండలం నార్సింగ్‌లో నిర్మాణంలోని ఓ భవనం వద్ద కవిత మంగళవారం ధర్నా చేపట్టారు. మూసీకి ఆనుకుని ఉన్న ఈ భవనాన్ని కూల్చాల్సిందేనని, హైడ్రా కమిషనర్ వెంటనే బుల్డోజర్ తేవాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు కదిలేది లేదన్నారు. నార్సింగ్ వద్ద ప్రైవేట్ వ్యక్తులు నిర్మిస్తున్న ఇళ్లు సక్రమమైతే మధు పార్క్ వారికి ఇందులో ఫ్లాట్స్ ఇవ్వాలన్నారు. మూసీలో నిర్మిస్తున్న ఈ భవనానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతిచ్చిందని, కాంగ్రెస్ సర్కారు కొనసాగిస్తోందని.. ఇది ఎలా సక్రమమైందో హైడ్రా కమిషనర్ చెప్పాలన్నారు. నార్సింగ్ పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. రెండు రోజుల్లోగా అక్రమ భవనాన్ని కూల్చకుంటే న్యాయపోరాటం చేస్తామని కవిత అన్నారు.

### హైకోర్టు ఆదేశాల మేరకే...: హైడ్రా

కవిత ఆరోపణలపై హైడ్రా స్పందించింది. బీఆర్ఎస్ హయాంలోనే ఆదిత్య బిల్డర్స్‌కు అనుమతులు వచ్చాయని ఒక ప్రకటనలో గుర్తుచేసింది. ఆ తర్వాత మూసీలోకి జరిగి సంస్థ రిటైనింగ్ వాల్ నిర్మించడంతో తొలుత అనుమతులు రద్దయ్యాయని తెలిపింది. దీంతో ఆదిత్య బిల్డర్స్ హైకోర్టును ఆశ్రయించగా.. పరిశీలించాలని మిగతా 2లో..



## ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం పెట్టండి

- ఖజానా ఖాళీ కుండ అంటూనే గాంధీ ఫ్యామిలీకి వెయ్యి కోట్లు ఇస్తామని ఎలా చెబుతారు?
- బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతోనే అప్పుల కుప్పగా తెలంగాణ
- రాష్ట్రానికి మోదీ 12 లక్షల కోట్లు కేటాయించారు
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

న్యూఢిల్లీ: తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చి అధికారంలోకొచ్చిందని.. హామీలు అమలు చేయాలని అడిగితేనేమో ఖజానాలో లంకె బిందెలకు బదులుగా ఖాళీ మట్టి కుండలు ఉన్నాయంటూ ప్రజలను అపహాస్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఖజానా ఖాళీగా ఉందంటున్న రేవంతే.. ఇటీవల ఓ సభలో సోనియా, రాహుల్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ. వెయ్యికోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారని పేర్కొన్నారు. రేవంత్ మాటలను బట్టి 'రాష్ట్ర ఖజానా నిల్ - కాంగ్రెస్ నాయకుల జేబులు ఫుల్' మిగతా 2లో..



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

2 లో..

- ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేతను కలిసిన భట్టి


మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## తీవ్ర విషాదం

2 లో..

- ఇద్దరు పిల్లను చంపి తల్లి ఆత్మహత్య





## విద్యుత్ డిమాండ్ సరికొత్త రికార్డు!

- 18,139 మెగావాట్లుగా నమోదు

హైదరాబాద్, మార్చి 3 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పరుగులు పెడుతోంది. పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం.. గృహ వినియోగంతో పాటు రాష్ట్రంలో ఐదు చోట్ల ఎత్తిపోతల పథకాల పంపులు నడుస్తుండటం.. వ్యవసాయ పంపులు కూడా 24 గంటల పాటు పని చేస్తుండటంతో రికార్డుస్థాయిలో డిమాండ్ నమోదయింది. మంగళవారం ఉదయం 11.01 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 18,139 మెగావాట్లుగా రికార్డయింది. గతేడాది మార్చి 20వ తేదీన గరిష్ఠ డిమాండ్ 17,162 మిగతా 2లో..

## భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం

- అశ్వాపురం మండలానికి చెందిన కొంతమంది ఏజెంట్ల ముఠా
- నకిలీ పత్రాలతో నిరుపేదలపై ఇన్సూరెన్స్..
- ఆపై వారు చనిపోయినట్లుగా చిత్రీకరించి కోట్లు కాజేత
- దాదాపు రూ.1.52 కోట్లు డ్రా

2 లో..

# యుద్ధం తీవ్రం!



(మొదటి పేజీ తరువాయి)

ఆయుధాలు ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అత్యాధునిక, అత్యున్నత ఆయుధాలు సరిపడా ఉన్నా, తాము కావాల నుకున్న స్థాయికి చేరలేదన్నారు. గత అధ్యక్షుడు జోబిడెన్ వందల బిలియన్ల డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయి న్‌కు ఇచ్చారని.. కానీ వాటి నిల్వలను పునరుద్ధరించలేద ని విమర్శించారు. తాను అధ్యక్ష పదవి చేపట్టాక తిరిగి ఆయుధాల నిల్వలను పెంచానని, మిలటరీని బలోపేతం చేశానని పేర్కొన్నారు. అవసరమైతే సైన్యాన్ని రంగంలోకి దింపి ఇరాన్‌పై భూతల దాడులు చేసే అవకాశాన్ని కొట్టి పారేయలేమని, కానీ ఆ అవసరం రాకపోవచ్చని వ్యాఖ్యా నించారు. అయితే అరబ్ గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు అనూహ్య పరిణామమని, తనను ఆశ్చర్యపరిచిందని పేర్కొన్నారు. చర్చలు జరుపుదామని ఇరాన్ కోరుతోందని.. కానీ ఇప్పటికే చాలా ఆలస్యమైందని స్పష్టం చేశానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నాయకత్వం, వారి గగనతల రక్షణ, వైమానిక, నావికా దళాలు మొత్తం తుడిచిపెట్టుకుపోయాయని పేర్కొన్నారు.

ఇరాన్‌పై భీకర స్థాయిలో దాడులు

సోమవారం అర్ధరాత్రి తర్వాత ఇరాన్‌లోని కీలక ప్రాంతాలపై అమెరికా, ఇజ్రాయెల్ విరుచుకుపడ్డాయి. మంగళవారం మధ్యాహ్నం, సాయంత్రం కూడా యుద్ధ విమానాలతో దాడులు చేశాయి. రాజధాని టెహ్రాన్‌లో వరుసగా పేలుళ్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఎంఘెలాబ్ స్క్వేర్ ప్రాంతంలోని ప్రభుత్వ భవనాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. ఆ భవనాలకు సమీపంలోని సాధారణ ప్రజల నివాసాలు కూడా ధ్వంసమయ్యాయని స్థానిక మీడియా తెలిపింది. ఇక్కడి ప్రపంచ వారసత్వ కట్టడమైన ప్రముఖ గొలెస్తాన్ ప్యాలెస్ పూర్తిగా దెబ్బతిన్నది. ఇక ఇరాన్‌లోని కెర్మన్ ఎయిర్‌బేస్‌పై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలతో దాడిచేసి ధ్వంసం చేసింది. ఈ ఘటనలో 13 మంది ఇరాన్ సైనికులు మృతిచెందారు. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్ విమానాశ్రయం, బుషెహర్ రేవు పట్టణంలోని ఎయిర్‌పోర్టుపై అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేశాయి. బుషెహర్‌లో ఒక ప్రయాణికుల విమానం ధ్వంసమైంది. ఆ ప్రాంతానికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే అణు విద్యుత్ ప్లాంట్ ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. మొత్తంగా దాడుల్లో మృతిచెందినవారి సంఖ్య 787కు చేరినట్టు రెడ్ క్రిసెంట్ సొసైటీ వెల్లడించింది. ఇరాన్ నూతన రక్షణ మంత్రి సయ్యద్ మాజిద్ ఎబ్ అల్ రెజా తమ వైమానిక దాడుల్లో మరణించారని ఇజ్రాయెల్ మీడియా కథనాలు ప్రసారం చేసింది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో రక్షణ మంత్రి అమీర్ నసీర్‌జాదే మరణించిన నేపథ్యంలో.. మాజిద్ అల్ రెజా సోమవారమే రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. అయితే మాజిద్ అల్ రెజా మృతి అంశంపై ఇరాన్ నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఉన్న అమెరికా రాయబార కార్యాలయంపై రెండు ఇరాన్ డ్రోన్ దాడులు జరిగాయి. పేలుళ్లు జరిగి, మంటలు చెలరేగాయి. దీనితో ఎంబసీని అమెరికా మూసివేసింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇప్పటికే డ్రోన్ దాడి జరగడం, ఇరాన్ దాడులను విస్తృతం చేస్తుండటంతో.. సౌదీతోపాటు కువైట్, బహ్రెయిన్, ఇరాక్, ఖతార్, జోర్డాన్ రాయబార కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేయాలని అమెరికా నిర్ణయించింది. ఎంబసీలలోని అత్యవసరమైన సిబ్బంది మినహా మిగతా అందరినీ ఖాళీ చేయించి అమెరికాకు తరలిస్తోంది. మరోవైపు పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతంలోని దేశాల్లో ఉన్న అమెరికన్లు వెంటనే వెళ్లిపోవాలని సూచించింది. ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం స్వల్పంగా ధ్వంసమైందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) సోమవారం ప్రకటించింది. భూగర్భంలో ప్రధాన కేంద్రానికి వెళ్లే మార్గం, భవనాలు మాత్రమే దెబ్బతిన్నాయని.. ప్రస్తుతం నతాంజ్ కేంద్రం ఎటువంటి రేడియోధార్మికత లీక్ కావడం లేదని పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌కు చైనా మద్దతు ప్రకటించింది. ఇరాన్, చైనా విదేశాంగ మంత్రులు అబ్బాస్ అరాగ్చి, వాంగ్ యి మంగళవారం ఫోన్‌లో చర్చలు జరిపారు. అనంతరం వాంగ్ యి మీడియాతో మాట్లాడారు. ఇరాన్ తన సార్వభౌమత్వాన్ని, భద్రతను, ప్రాంతీయ సమగ్రత, చట్టబద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి చైనా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇరాన్‌లో మిలిటరీ ఆపరేషన్లను వెంటనే నిలిపేయాలని అమెరికా, ఇజ్రాయెల్‌లకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు, ''పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఉపశమించేలా అధ్యక్షుడు పుతిన్ ప్రయత్నిస్తున్నారు. యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నేతలతో ఫోన్‌లో మాట్లాడారు'' అని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. ఇరాన్ అటు ఇజ్రాయెల్‌తోపాటు ఇటు అరబ్ గల్ఫ్ దేశాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది. మంగళవారం సౌదీ రియాద్‌లోని అమెరికా ఎంబసీపై, ఇరాక్‌లోని ఎర్బిల్‌లో ఉన్న అమెరికా మిలటరీ స్థావరంపై డ్రోన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడిలో ఎయిర్‌బేస్ మెయిన్ కమాండ్ భవనం ధ్వంసమైంది. ఖతార్‌లోని దోహాలో మంగళవారం రాత్రి భారీస్థాయిలో పేలుళ్లు వినిపించాయి. ఇరాన్ దాడులతో ఇజ్రాయెల్‌లో మృతుల సంఖ్య 12కు పెరిగింది. సెంట్రల్ ఇజ్రాయెల్, టెల్ అవీవ్‌లో పలుచోట్ల మంగళవారం ఇరాన్ క్షిపణులు విధ్వంసం సృష్టించాయి. 31 మంది తీవ్రంగా గాయపడ్డారు. మరణించిన అమెరికా సైనికుల సంఖ్య ఆరుకు పెరిగింది.

## ఎవరో చెప్పారని తప్పులు చేయొద్దు



(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి కలెక్టర్లను హెచ్చరించారు. ఇటీవల చేసిన కలెక్టర్ల బదిలీల్లోనూ తాను ఎవరి సిఫారసులను పట్టించుకోలేదని, కలెక్టర్ల పనితీరు, క్షేత్రస్థాయి పరిశీలనలకు వెళ్లారా? లేదా? అనేది పరిశీలించి బదిలీ చేశానని స్పష్టం చేశారు. ఇకపైనా ఇదే తీరుతో వ్యవహరిస్తామని, పనితీరే అధికారులకు రక్ష అని తేల్చిచెప్పారు. 'ప్రభుత్వం మిమ్మల్ని నిశితంగా గమనిస్తుంది. మీరు మంచి పని చేస్తే అభినందిస్తుంది. వార్షిక పర్‌ఫార్మెన్స్ రిపోర్ట్ ఆధారంగా మీ పనితీరు తెలుసుకుంటాం. జూన్‌లో కలెక్టర్ల పనితీరుపై మరోసారి సమావేశం నిర్వహిస్తాం' అని సీఎం అన్నారు. మంగళవారం సచివాలయంలో కలెక్టర్లతో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో పర్యటించకపోతే కలెక్టర్లకు ప్రజా సమస్యలు తెలియవని, నెలలో కనీసం పది రోజులైనా గ్రామాల్లో పర్యటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇక, శాఖల వారీగా పది వారాల పాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణ అందరినీ ఆకట్టుకోవాలని, ప్రతీ జిల్లాకో సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సీఎం ఆదేశించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో రూ.3900కోట్ల విలువైన బియ్యం మిల్లర్ల దగ్గరే ఉందని, వాటిని రికవరీ చేసే బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు బాధ్యతను ఓ అధికారికి ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఆ అధికారి విద్యార్థులతోపాటు పాఠశాలలోనే భోజనం చేయాలని, కలెక్టర్ కూడా వారానికోసారి ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేయాలని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఎక్కడ ఏర్పాటు చేయాలో ఖరారు చేస్తూ నివేదిక ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. వచ్చే విద్యా ఏడాది తొలి రోజైన జూన్ 12న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. ఏటా సీఎంఆర్ఎఫ్, ఆరోగ్య శ్రీ కోసం దాదాపు రూ.2,500 కోట్లు ఖర్చు పెడుతోందన్నారు. సనత్‌నగర్, అల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు.

భూసేకరణలో జాప్యంపై ఆగ్రహం..!

రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ, మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయం సహా ప్రభుత్వం చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. అయితే, జాతీయ రహదారులు, ఆర్ఆర్ఆర్ భూసేకరణలో జాప్యంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఈ నిర్లక్ష్యం కొనసాగితే జూన్ తర్వాత కలెక్టర్లుగా కొనసాగించేది లేదని తేల్చిచెప్పినట్టు తెలిసింది. రాష్ట్రంలో దాదాపు 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులుంటే అందులో దాదాపు 25 వేల మంది కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా బోగస్ ఉద్యోగులుగా ఇంతకాలం జీతం తీసుకున్నట్టు గుర్తించారని అన్న సీఎం.. కలెక్టర్లు కళ్లుమూసుకొని ఉన్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ దందాకు పాల్పడ్డ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 3:

మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావే శమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేసారు. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి. ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి. తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి. 99 డేస్ ప్రోగ్రాంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని అన్నారు.

## భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం

- అశ్వాపురం మండలానికి చెందిన కొంతమంది ఏజెంట్ల ముఠా
- నకిలీ పత్రాలతో నిరుపేదలపై ఇన్సూరెన్స్..
- ఆపై వారు చనిపోయినట్లుగా చిత్రీకరించి కోట్లు కాజేత
- దాదాపు రూ.1.52 కోట్లు డ్రా

భద్రాచలం, (వార్త వేదిక సూర్య)-మార్చి 3:

భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలతో నిరుపేదలపై ఇన్సూరెన్స్ తీసుకుని.. ఆపై వారు చనిపోయినట్లుగా చిత్రీకరించి కోట్లు కాజేసినట్లు తెలిసింది. ఈ ఘరానా మోసం ద్వారా దాదాపు రూ.1.52 కోట్లను కాజేసినట్లుగా తేలింది.వివరాల్లోకి వెళ్తే.. అశ్వాపురం మండలానికి చెందిన కొంతమంది ఏజెంట్లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఎల్ఐసీ నిబంధనల్లో లొసుగులను ఆసారాగా చేసుకున్నారు. నేరుపేదల పేరిట నకిలీ పత్రాలతో పాలసీలు తీసుకున్నారు. అనంతరం వారు చనిపోయినట్లుగా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించారు. అలా కోటిన్నర రూపాయలకు పైగా కాజేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.

ఖజానా ఖాళీ అయ్యాక గానీ నిద్రలేచిన అధికారులు..

అంతా అయిపోయి, ఖజానా ఖాళీ అయ్యాక గానీ ఎల్ఐసీ బ్రాంచ్ నిర్వాహకులకు అసలు విషయం బోధపడలేదు. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో లబోదిబోమంటూ వారు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు పక్కదారి పడుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. భద్రాచలం బ్రాంచ్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండటంతో పాలసీదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బ్రాంచ్ అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మొత్తంలో స్కామ్ జరగడం సాధ్యమేనా? నకిలీ పత్రాలతో వెరిఫై చేయడంలో సిబ్బంది ఎందుకు విఫలమయ్యారు? సాధారణ

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 3:

ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది.

## రాజ్యసభ రేసులో 12 మంది

హైదరాబాద్, మార్చి 3, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం తీవ్ర పోటీనే నడుస్తోంది. దాదాపు డజను మంది నేతలు రేసులో ఉన్నారు. రెడ్డి సామాజికవర్గం నుంచి సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, రాజకీయ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డిలు పోటీ పడుతున్నారు. బీసీ సామాజిక వర్గం నుంచి పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు, ఈరవత్రి అనిల్ కుమార్, మహిళా కోటాలో ఇటీవలే ఉమెన్ కమిషన్ ఛైర్మన్‌గా పదవీకాలం పూర్తి చేసుకున్న నేరెళ్ల శారదలు ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి బెల్లయ్య నాయక్, దొమ్మాటి సాంబయ్య, మైనారిటీ నుండి అజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. కమ్మ సామాజికవర్గం నుంచి కుసుమకుమార్ ఢిల్లీ స్థాయిలో పైరవీ చేస్తున్నారు. ఖాళీ అవుతున్న రెండు సీట్లలో ఒకటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సుప్రీంకోర్టు అడ్వకేట్ అభిషేక్ మను సింఘ్వీకి ఇవ్వాలని హైకమాండ్ ఎప్పుడో డిసైడ్ అయిందంటున్నారు. ఇప్పటికే తెలంగాణ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనను కంటిన్యూ చేయడం ఖాయమైపోయింది. ఇక రెండో సీటు కోసం పోటీ మామూలుగా లేదు. అయితే ఈ సీటు కూడా ఇప్పటికే పార్టీ అధిష్టానం డిసైడ్ చేసిందనే చర్చ పార్టీలో జోరుగా వినిపిస్తోంది.రెండో రాజ్యసభ సీటుకు పార్టీ అధిష్టానం వంశీచంద్ రెడ్డి పేరును ప్రతిపాదిస్తోందట. వంశీచంద్ గత పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. పార్టీ పాలసీ ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసిన వారికి మళ్లీ పదవులు ఇవ్వొద్దని..టికెట్ త్యాగం చేసిన వారికే ప్రయారిటీ ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. కానీ వంశీచంద్ పేరును అధిష్టానం ప్రపోజ్ చేసేసరికి..రాష్ట్ర నాయకత్వం గతంలో అనుకున్న విషయాన్ని తెరపైకి తెచ్చిందట. అయితే వంశీచంద్‌కు ఇవ్వాలంటూ ఏకంగా ఏఐసీసీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీనే సూచిస్తుండటంతో రాష్ట్ర నాయకత్వం కూడా ఏమీ చేయలేని పరిస్థితుల్లో పడిపోయిందట.తన విషయంలో రాష్ట్ర నాయకత్వం సహకరించదనే ఆలోచనతో..వంశీ..ప్రియాంక గాంధీతో చెప్పిస్తున్నారని హస్తం పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీకి జాతీయ స్థాయిలో వంశీ అవసరాలున్నాయని..రాజ్యసభ ఎంపీగా ఉంటే పార్టీకి మరింత ఉపయోగం ఉంటుందని ప్రియాంక గాంధీ చెబుతున్నారట. గతంలో జగిత్యాల ఎమ్మెల్యేగా ఓడిన జీవన్‌రెడ్డికి ఎంపీ సీటు ఇవ్వలేదా అంటూ గుర్తు చేస్తున్నారట హస్తం పార్టీ పెద్దలు.

## ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

అన్నట్టుగా అనిపిస్తోందని దుయ్యబట్టారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ ఆర్థిక స్థితిని పదేళ్ల పాలన ద్వారా బీఆర్ఎస్ దెబ్బతీసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం గత 27 నెలల్లోనే అత్యంత దయనీ య స్థితికి చేర్చిందని విమర్శించారు. ఆర్థికంగా తెలంగాణ దుస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే కారణం అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల కోసం కూడా కేంద్రం అందిస్తున్న వడ్డీలేని రుణాలపై రేవంత్ ప్రభుత్వం ఆధారపడుతుండటం చూస్తుంటే ఆర్థికంగా తెలంగాణ ఎంత దుస్థితిలో ఉందో అర్థమవుతోందని చెప్పారు. చివరికి వడ్డీల చెల్లింపులకు, ఉద్యోగుల జీతాలకు, రైతు భరోసా నిధులకు, సంక్షేమ పథకాల అమలుకు రాష్ట్ర సర్కారు మళ్లీ మళ్లీ అప్పులు చేస్తోందన్నారు. రుణం తీసుకోకుండా ఒక్క పనికూడా చేయలేని దుస్థితికి తెలంగాణ చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వాస్తవాలను తెలంగాణ ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉంద మార్చి 16న ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఒక పూర్తిస్థాయి శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని లేఖలో కిషన్‌రెడ్డి కోరారు. 2014 నుంచి తెలంగాణకు ప్రధాని మోదీ ఎంతో చేశారని, 12 ఏళ్లలో దాదాపు రూ.12లక్షల కోట్లు కేటాయించారని చెప్పారు. ఎస్ఏఎస్సీఐ (సాస్కి) పథకం కింది రాష్ట్రానికి గత ఐదేళ్లలో రూ.10వేలకోట్లకు పైగా వడ్డీలేని రుణాలు అందించినట్లు చెప్పారు. ఈ నిధులతో రోడ్ల విస్తరణ నుంచి యంగ్ ఇండియా పాఠశాలల వరకూ మేలు జరిగిందన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్లు, గోదావరి-మూసీ అనుసంధానం, మూసీ నది సుందరీకరణ తదితర ప్రాజెక్టులకు సాస్కి నిధులు ఖర్చు చేశారని వివరించారు.

పెట్రో ఉత్పత్తుల లభ్యతపై ఆందోళన అక్కర్లేదు

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో దేశంలో పెట్రో ఉత్పత్తుల లభ్యతపై ఆందోళన చెందాల్సిన పని లేదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'మనదేశ అవసరాలకు అనుగుణంగా పెట్రోఉత్పత్తుల లభ్యత ఉంది. అవసరమైన మేర దిగుమతి చేసుకోవడానికి కూడా ఇబ్బందుల్లేవు. మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా దేశంలో పెట్రో ఉత్పత్తులకు కొరత తలెత్తే ప్రసక్తేలేదు' అని ఒక ప్రకటనలో ఆయన స్పష్టంచేశారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో భార త్ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎగుమతులు, దిగుమతులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కేంద్రం.. వివిధ మంత్రిత్వశాఖల బృందాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.

## మూసీలో అక్రమ నిర్మాణాలు కూల్చాల్సిందే: కవిత

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను కోర్టు ఆదేశించిందన్నారు. అనంతరం రిటైనింగ్ వాల్‌ను తొలగించిన సంస్థ.. వెనక్కి జరిగి నిర్మిస్తామని హామీతో అధికారులు నివేదిక ఇవ్వగా.. అనుమతులను హైకోర్టు పునరుద్ధరించిందని వెల్లడించింది. ఈ మేరకే అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయని గుర్తుచేసింది.

## విద్యుత్ డిమాండ్ సరికొత్త రికార్డు!

(మొదటి పేజీ తరువాయి)

మెగావాట్లు కాగా.. ఆ రికార్డులన్నీ చెరిపేస్తూ కొత్త రికార్డును నెలకొల్పింది. వాస్తవానికి పది రోజులుగా విద్యుత్ డిమాండ్(విద్యుత్ ఉపకరణాల సామర్థ్యం/వినియోగం ఆధారంగా) భారీగా పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రబీలో వరినాట్లు వేస్తున్నారు. ఇక గృహ విద్యుత్ వినియోగం కూడా భారీగా నమోదవుతుంది. విద్యుత్ రంగం మరోసారి తన ప్రగతిని చాటుకుందని, భారీ డిమాండ్ నమోదైనా అటంకాలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు, ఉద్యోగులు, కార్మికులకు అభినందనలు తెలిపారు.

## బోసిపోయిన శంషాబాద్ విమానాశ్రయం

(మొదటి పేజీ తరువాయి)

బోసిపోయింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి సగటున 42 నుంచి 48 విమానాలు ప్రతిరోజు అంతర్జాతీయ గమ్యస్థానాలను రాకపోకలు కొనసాగిస్తుంటాయి. ఇందులో ప్రధానంగా గల్ఫ్, దేశాలకు అత్యధికంగా 28 సర్వీసులు రాకపోకలు సాగిస్తుంటాయి. యుద్ధ ప్రభావం నుంచి ప్రతిరోజు 20నుంచి 25వరకు అరైవల్, డిపార్చర్, విమానాలు రద్దు అవుతున్నాయి. సుమారు 40వేల మంది ప్రయాణికులు రాకపోకలు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి నిలిచిపోయాయి. ఏవివిధ విమానా సంస్థల టికెట్లు కౌంటర్ల వద్ద ఎవరు కనిపించకుపోవడంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి, (వార్త వేదిక సూర్య)-మార్చి 3:

కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలంలోని గొల్లగూడెంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. సోమవారం నాడు ఐశ్వర్య కుటుంబసభ్యులు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు. కానీ అదే రోజు రాత్రి ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.





# ఎమ్మెల్యే వీరేశం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**నల్లగొండ టౌన్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య) :**
నకిరేకల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో మంగళవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు ఎమ్మెల్యేను ఎత్తుకొని తీన్మార్ డాన్స్ చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూఈ రంగుల వసంతోత్సవం ప్రతి ఇంట ఆనందం నింపాలని, ప్రతి హృదయంలో స్నేహం- సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు




**నల్లగొండ టౌన్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**
నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ మందడి లిఖితసైదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని, నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొప్పుల నవీన్ రెడ్డి, వజ్జ రామలింగం, కట్ట హనుమంతు, రేఖల మధు, గోలి నాగరాజు, మేకల వెంకన్న, వజ్జ శంకర్, దాసరి శ్రీను, భీమనబోయిన నవీన్, గాదరి భరత్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మెడిబావిలో మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పర్యటన

**సికింద్రాబాద్, మార్చి 03(వార్త వేదిక సూర్య)**
మెడిబావి ప్రాంతంలో గత కొంతకాలంగా నిత్యం డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్యలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి రావడం వల్ల రాకపోకలకు ఆటంకం కలగడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో రూ. 23 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణం మరియు పాత లైన్ విస్తరణ పనులను ప్రారంభించడం జరిగింది.ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయి. డ్రైనేజీ లైన్ ఏర్పాటు కోసం తవ్వకాలు చేపడుతున్న సమయంలో జ్యోతి మోడల్ స్కూల్ సమీపంలో భూమిలో పెద్ద బండరాయి బయటపడింది. ఈ కారణంగా పనుల పురోగతిలో స్వల్ప అంతరాయం ఏర్పడింది. అయితే ఇంజనీరింగ్ నిపుణులతో సంప్రదించి ప్రత్యేక యంత్రాలతో ఆ బండరాయిని తొలగించే చర్యలు ప్రారంభించాం.ఈ పనులు పూర్తయిన తర్వాత డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య పూర్తిగా పరిష్కారం కానుంది. మురుగునీటి పారుదల సక్రమంగా జరిగి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుంది అని అధికారులతో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని మనవి చేశారు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ఒక ప్రకటనలో తెలిపారు.

## శిక్షణ సర్టిఫికెట్ ను అందుకున్న నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్నకైలాష్ నేత



**నల్లగొండ బ్యూరో, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**
ఆదివారం నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డిసిసి అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ , తెలంగాణ ఇంచార్జ్ సచిన్ సావంత్ , ఏఐసీసీ ట్రైనింగ్ ఇంచార్జ్ సచిన్ రావు, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచంద్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ సర్టిఫికెట్ ను నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అందుకున్నారు.

# చెడుకు దూరమై.. ఆనందానికి దగ్గరికై మోత్కూరులో ఘనంగా హోలీ సంబరాలు

**మోత్కూరు, మార్చి 03 (వార్త వేదిక సూర్య):**
వసంత రుతుకు స్వాగతం పలుకుతూ రంగుల హోలీ వేడుకలు మంగళవారం మోత్కూరు మున్సిపల్ తో పాటు మండల వ్యాప్తంగా చిన్నారులు, యువకులు అన్ని వర్గాల ప్రజలు వివిధ రంగులు చల్లుకొని ఒకరినొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హోలీ అంటే రంగుల పండగే కాదు. మనసుల మధ్య మరింత దగ్గర చేసే విధంగా ఉంటుందన్నారు. చిన్న చిన్న అపార్థాలను మరిచి క్షమాపణలు అవకాశం ఈ హోలీ పండుగ గుర్తు చేస్తుందని.పేర్కొన్నారు. కామ దహనం. హోలీ పండుగ ఒకరోజు ముందు అర్ధరాత్రి సమయంలో గ్రామపంచాయతీ, బొడ్రాయి, గానీ ప్రజలకు అనుకూలమైన వాతావరణంలో కామ దహనం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని చెడు పై విజయం సాధించడానికి ప్రతీకగా భావిస్తారు. అగ్ని చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేస్తారు. ఆటలు ఆడుతూ కామ దహనం చేస్తారు.ఈ హోలీ పండుగలో భాగంగా మోత్కూరు బొడ్రాయి వద్ద సోమవారం అర్ధరాత్రి కామ దహనం చేశారు.







# అమ్మ ఆసరా అనాధ ఆశ్రమంలో హోలీ సంబరం

**అన్నదానంతో మానవత్వాన్ని చాటుకున్న**

**'మానవ సేవే మాధవ సేవా' సంస్థ.**

**సేవే లక్ష్యంగా ముందడుగు - చైర్మన్ ఏర్వ కుమారస్వామి**



మైలర్ దేవ్ పల్లి, మర్చి 03 ( వార్త వేదిక సూర్య ) :
బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని ద్వారకా నగర్‌లో ఉన్న 'అమ్మ ఆసరా' అనాథ ఆశ్రమం హోలీ పండుగ వేళ మానవత్వపు రంగులతో కళకళలాడింది. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన 'మానవ సేవే మాధవ సేవా' సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సాధారణంగా రంగులకే పరిమితమయ్యే హోలీని, ఈసారి ఆశ్రమవాసులైన వృద్ధులు, మానసిక వికలాంగుల మధ్య ప్రేమను పంచుకున్నారు.ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఆశ్రమవాసులతో కలిసి సమయాన్ని గడపడమే కాకుండా, వారికి స్వయంగా అన్నం వడ్డించి ఆత్మీయతను చాటుకున్నారు. పండుగ పూట తమను పలకరించే వారు ఉండటంతో ఆశ్రమవాసుల ముఖాల్లో చిరునవ్వులు విరిశాయి. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి వృద్ధుడు, అనాథ మన కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. వారికి కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా ప్రేమ, ఆదరణ అందించడం మన బాధ్యతని తెలిపారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే నినాదంతో తమ సంస్థ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని వెల్లడించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని, సహాయాన్ని వెచ్చిస్తే సమాజం మరింత అందంగా మారుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో సంస్థ సభ్యులు గోంత్యాల శ్రీనివాస్, కీలుగు హేమలత దినేష్, పెద్దపోలే పల్లి లక్ష్మి రాములు, షామార్తి పద్మాలత, కస్తూరి విజయలక్ష్మి, శివరెడ్డి తదితరులు పాల్గొని తమ సేవా భావాన్ని చాటారు.






## పొలాల్లోకి వెళ్లే దారికి అడ్డంగా ఉన్న చెత్తాచెదారాన్ని తీయించాలి

**రైతులు బండ చినపిచ్చిరెడ్డి, బండ కరుణాకర్ రెడ్డి**



**నల్లగొండ బ్యూరో, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**
నల్లగొండ మండలం లోని చందన పల్లి గ్రామంలో గల డీ 39 కాల్వ లో చెత్తాచెదారాన్ని జమ్మి మట్టిని తీసిపకాలువ ఎడమవైపు దారిలో పడి వేయడంతో అటువైపు పొలాల కు వెళ్లే రైతులు వెళ్లలేకపోతున్నారనీ ఆ గ్రామ రైతులు బండ చినపిచ్చిరెడ్డి, బండ కరుణాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. డీ 39 కాలువలో ఉన్న చెత్తాచెదారాన్ని. రాత్రి సమయంలో కాంట్రాక్టర్ తీసివేసిపదారికి అడ్డంగా వేయడంతో ఉదయాన్నే రైతులు పొలాల్లోకి వెళ్లేందుకు వచ్చిన రైతులు వెళ్లలేకపోయారని వారు తెలిపారు. కనీసం కాలి నడకన వెళ్లే విధంగా కూడా ఉండకపోవడంతో రైతులు తమ పొలాల వద్దకు పోలేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎడమ కాలువ దారి వెంట దాదాపు 60 ఎకరాల పంట పొలాలు ఉన్నాయని రైతులు తమ పొలాల వద్దకు పోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులందరం కలిసి ఈ దారిని మేమే నిర్మించుకున్నామని రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కాలువలో నుంచి తీసిన చెత్తాచెదారాన్ని దారికి అడ్డంగా వేయడం ఏంటని అక్కడ ఉన్న వారినీ అడిగితే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఆ చెత్తంతా అలాగనే ఉంటుంది ఎండినంక తగల పెట్టుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పది,పదిహేను రోజులలో పంట చేతికొచ్చి మార్కెట్ కు తరలించే సందర్భంలోపదారికి అడ్డంగా చెత్త జమ్మి మట్టి ఉండడంతో వరి ధాన్యాన్ని మేము ఏ విధంగా మార్కెట్ కి తీసుకెళ్లాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పొలాల్లోకి వెళ్లే దారికి అడ్డంగా ఉన్న చెత్తాచెదారాన్ని తీయించి తమన ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



## నకిరేకల్‌లో అంబరమంటిన హోలీ వేడుకలు



**నల్లగొండ బ్యూరో, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**
వేలాది ప్రజల మధ్య అంబరమంటిన హోలీ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. హోలీ పండుగ పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ప్రజలకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రతి ఇంట ఆనందం నింపాలని, ప్రతి హృదయంలో స్నేహం,సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ ప్రజలతో కలిసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.



# కిస్మత్‌పూర్‌లో ఉచిత కంటి శిబిరం

**14 మందికి కాటరాక్ట్ ఆపరేషన్లు విజయవంతం**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 03 ( వార్త వేదిక సూర్య ) :**
యోగక్షేమం వహామ్యహం ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా కాటరాక్ట్ ఆపరేషన్ చేయించుకున్న 14 మంది లబ్ధిదారులను కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ పరామర్శించారు. ఈ శిబిరంలో కాటరాక్ట్ శస్త్రచికిత్సలు చేయించుకున్న వారు ప్రస్తుతం సాధురం కంటి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. యోగక్షేమం ట్రస్ట్ ఫౌండర్ కృష్ణమూర్తి తో కలిసి ఆసుపత్రికి వెళ్లిన శేఖర్ ముదిరాజ్ రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఆపరేషన్ అనంతరం వారు ఎలా కోలుకుంటున్నారో వైద్యులను ప్రశ్నిస్తూ, అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. అవసరమైన అన్ని చికిత్సలు, సౌకర్యాలు సమర్థంగా అందుతున్నాయా అనే విషయాన్ని ప్రత్యేకంగా విచారించారు. ఆరోగ్యం మెరుగుపడిన వారిని అనంతరం డిశ్చార్జ్ చేశారు.ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో యోగక్షేమం వహామ్యహం ఛారిటీ ట్రస్ట్ తరచూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడం ద్వారా అనేక మందికి మళ్లీ చూపు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని తెలిపారు. కిస్మత్‌పూర్ డివిజన్ ప్రజలకు ఉచితంగా ఆపరేషన్ చేసి చూపు మెరుగుపడేలా చేసినందుకు సాధురం ఆసుపత్రి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.







సంపుటి : 1, సంచిక : 277 వార్త వేదిక సూర్య || యాదాద్రి భువనగిరి బుధవారం, మార్చి 4, 2026 ||

## రుషికొండ బీచ్ రోడ్డులో ట్రావెల్స్ బస్సు దగ్ధం

**విశాఖపట్నం, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

రుషికొండ సమీపంలోని బీచ్ రోడ్డులో వెళ్తున్న ఓ ట్రావెల్స్ బస్సు అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల్లో చిక్కుకుంది. క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తం వ్యాపించడంతో అక్కడ భయాందోళన వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే పనిలో పడ్డారు. ప్రయాణికులు సురక్షితంగా బయటపడినట్లు ప్రాథమిక సమాచారం.ఆస్తి నష్టం ఎంత? బస్సులో ఎంతమంది ఉన్నారు? షార్ట్ సర్క్యూట్నే అసలు కారణమా? అనే అంశాలపై అధికారులు విచారణ చేపడుతున్నారు.

## సనత్‌నగర్ టిమ్స్‌లో 'న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్

**హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

తెలంగాణ ప్రభుత్వం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. 1000 పడకల సామర్థ్యంతో ఈ హాస్పిటల్ నిర్మిస్తుండగా.. ఉగాది నాటికి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక టిమ్స్‌లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. పేషెంట్లకు సత్వర వైద్యం అందించేందుకు న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్‌కు ఏర్పాటు చేస్తున్నారు. ఓ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఇటువంటి టెక్నాలజీ తీసుకురావటం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి.తెలంగాణలోని నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో హైదరాబాద్ సనత్‌నగర్‌లో ప్రభుత్వం తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ హాస్పిటల్ ప్రారంభానికి ఇటీవల ముహూర్తం కూడా ఖరారు చేశారు. ఉగాది పండుగ రోజున అంటే మార్చి 19న ఈ ప్రతిష్ఠాత్మక 1000 పడకల ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది.ఈలోగా సివిల్ పనులు, ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ అన్నీ పూర్తి చేసి హాస్పిటల్‌ను వైద్య సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఇక టిమ్స్ హాస్పిటల్ అందుబాటులోకి వస్తే తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. టిమ్స్ ఆసుపత్రిలో అత్యాధునిక 'న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్' అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ తరహా సాంకేతికతను ప్రవేశపెట్టడం రాష్ట్రంలోనే ఇదే తొలిసారిసాధారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో కనిపించే ఈ విధానంలో గాలి పీడనం ద్వారా పనిచేసే పైప్‌లైన్ నెట్‌వర్క్ ఉంటుంది. దీని ద్వారా బ్లడ్ శాంపిల్స్ లేదా ఇతర మెడికల్ శాంపిల్స్‌ను హాస్పిటల్‌లోని ఒక విభాగం నుంచి మరొక విభాగానికి సెకన్ల వ్యవధిలో చేరవేయవచ్చు. అత్యవసర సమయాల్లో సిబ్బంది స్వయంగా ల్యాబ్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నిర్దేశిత స్టేషన్లలో శాంపిల్స్ ఉంచితే అవి నేరుగా ల్యాబ్‌కు చేరుకుంటాయి. ల్యాబ్ టెక్నీషియన్లు వెంటనే టెస్టులు నిర్వహించి, డిజిటల్ రూపంలో రిపోర్టులను క్షణాల వ్యవధిలోనే డాక్టర్లకు పంపుతారు. దీనివల్ల రోగుల నిరీక్షణ సమయం గణనీయంగా తగ్గుతుంది.ముఖ్యంగా యాక్సిడెంట్లు, గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో లేదా ఆపరేషన్ థియేటర్లలో రోగికి రక్తం ఎక్కించాల్సి వచ్చినప్పుడు ఈ వ్యవస్థ ప్రాణదాతగా మారుతుంది. తక్కువ సమయంలోనే క్లినికల్ నిర్ణయాలు తీసుకునేందుకు ఇది డాక్టర్లకు తోడ్పడుతుందని టిమ్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ మహబూబ్ ఖాన్ వెల్లడించారు. ప్రభుత్వ వైద్య సేవలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని రూపొందించినట్లు మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ ఏ నరేంద్ర తెలిపారు. న్యూమాటిక్ ట్యూబ్ సిస్టమ్‌తో పాటు, ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండేందుకు ప్రత్యేకమైన 'డర్టీ కారిడార్స్' వంటి నూతన డిజైన్లను ఈ ఆసుపత్రిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సనత్‌నగర్ టిమ్స్ అందుబాటులోకి వస్తే సామాన్యులకు అత్యున్నత స్థాయి సాంకేతిక వైద్య సేవలు వేగంగా అందనున్నాయని అన్నారు.

## కూల్చివేతలపై తీవ్రమవుతున్న విమర్శలు

**నల్గొండ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రస్తుతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. చెరువుల పరిరక్షణ, మూసీ పునరుజ్జీవం వంటి ఉన్నత లక్ష్యాలతో మొదలైన ఈ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో అమలు తీరు, ప్రతిపక్షాల వ్యూహాల వల్ల ప్రభుత్వానికి ప్రతికూలంగా మారుతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తొలుత హైడ్రా ద్వారా హైదరాబాద్‌లోని చెరువుల ఆక్రమణలను తొలగించి ప్రజల ప్రశంసలు పొందింది. అయితే, ఆ తర్వాత పలు విమర్శలు ఎదుర్కొంది. తాజాగా ఖమ్మం జిల్లాలో ఆక్రమణల తొలగింపు, ఇప్పుడు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు కోసం చేపడతారని ప్రచారం జరుగుతున్న కూల్చివేతలు ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. ఆక్రమణలు తొలగించడం చట్టబద్ధమే అయినప్పటికీ, బాధితుల ఆవేదనను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకోవడంలో సఫలమవుతున్నాయి. పేదల ఇళ్లను కూల్చుతున్నారు అనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళ్లడం కాంగ్రెస్ వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది.ఏ ప్రభుత్వానికైనా ఆక్రమణల తొలగింపు అనేది కత్తిమీద సాము వంటిది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రభుత్వం చెబుతున్నా, మానవీయ కోణాన్ని విస్మరించడం వల్ల సామాన్యుల్లో అభద్రతా భావం పెరుగుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్నారనే భావన కలిగితే, అది దీర్ఘకాలంలో ఓటు బ్యాంకుపై ప్రభావం చూపుతుంది. ఖమ్మంలోనూ, హైదరాబాద్ మూసీ తీరంలోనూ బాధితుల నిరసనలు ఉధృతం కావడం, వారికి ప్రతిపక్ష నేతలు అండగా నిలవడం ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది.ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా ఉంది. అంటే, ప్రభుత్వం చేస్తున్న పని కంటే దానిపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారమే ఎక్కువగా వినిపిస్తోంది. ప్రభుత్వం తన ఉద్దేశాలను ప్రజలకు స్పష్టంగా వివరించడంలో వెనుకబడిందనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. కూల్చివేతలకు ముందే పునరావాస ప్యాకేజీలను ప్రకటించి, ప్రజలతో మమేకమై ఉంటే ఇంతటి వ్యతిరేకత వచ్చేది కాదు. కానీ, యంత్రాలతో నేరుగా రంగంలోకి దిగడం వల్ల ప్రతిపక్షాలకు ప్రభుత్వం అస్త్రాలను అందించినట్లయింది. ప్రభుత్వ యంత్రాంగం, రాజకీయ విభాగం మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. అధికారులు కేవలం నిబంధనల ప్రకారమే వెళ్తారు, కానీ రాజకీయ నేతలు ప్రజల నాడిని పట్టుకోవాలి. మూసీ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం కంటే, కూల్చివేతల వార్తలే ఎక్కువగా హైలైట్ అవ్వడం ప్రభుత్వ వైఫల్యమే. ముందుముందు కీలక ప్రాజెక్టులు చేపట్టాలంటే ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకోవాలి. కేవలం కూల్చివేతలు అనే ముద్ర పడకుండా, పునర్నిర్మాణం, సుందరీకరణ అనే సానుకూల అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా మెరుగైన పరిహారం ఇచ్చి, వారిని ఒప్పించిన తర్వాతే చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. లేనిపక్షంలో, ఈ కూల్చివేతల వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ ప్రభుత్వానికి భారీ రాజకీయ మూల్యాన్ని మిగిల్చే ప్రమాదం ఉంది.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న కవిత

**సికింద్రాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**



మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషకరమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. వారసిగూడలో జరిగిన ఇఫ్తార్ విందుకు జాగృతి అధ్యక్షురాలు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పండ్లను ఇచ్చి ఉపవాస దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ అనేది పవిత్ర మాసమని ఈ మాసంలో చేసే ఉపవాస దీక్షలు గొప్పవని అన్నారు. గంగా జమున నదుల కలయిక లాగే హిందూ ముస్లింలు సోదర భావంతో ఇఫ్తార్ విందులకు హాజరు కావడం మంచి సాంప్రదాయమని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందు అనంతరం తెలంగాణ జాగృతి పార్టీలో పలువురు మైనార్టీలు కవిత సమక్షంలో చేరారు.

## అలయ భూములను కాపాడాలని గ్రామస్థుల రిలే నిరాహార దీక్ష

**వికారాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

4 వందల ఏళ్ళ చరిత్ర కలిగి ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిన సంజీవ స్వామి దేవాలయాన్ని పునర్మించాలని,అన్యాక్రాంతం అవుతున్న దేవాలయ భూములను కాపాడలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా దోమ మండలం దొంగ ఎన్కెపల్లి గ్రామస్థులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు.ఆలయం శిథిలమైపోయినా దేవాదాయశాఖ పట్టించుకోవడం లేదని... 104 ఎకరాల దేవాలయ మాన్యాపు భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. ధర్మకర్త పేరుతో పరిగి మాజీ సర్పంచ్ పార్థసారథి ఆలయ నిర్మాణ పనులను అడ్డుకోవడమే కాకుండా ఆలయ భూములు కూడా ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి వెళ్ళేందుకు కారకులవుతున్నారని ఆరోపించారు.పరిగి, చన్గోముల్ రెవెన్యూ లో ఉన్న ఆలయ భూములను మళ్ళీ ఆలయ రికార్డుల్లోకి ఎక్కించాలని....సంజీవ స్వామి ఆలయ నిర్మాణం కోసం 5 కోట్లు కేటాయించి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా

**నల్లగొండ టౌన్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

నల్లగొండ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 డిసెంబర్ 12న జరిగిన హత్య కేసులో నిందితుడు రామాపురం మల్లేశ్వర్ రావుకు జిల్లా ప్రత్యేక సెషన్ కోర్టు జీవిత ఖైదుతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

**ఘటన వివరాలు**

మృతుడు రామావత్ బాల (35), నల్లగొండ పట్టణంలోని తులసి నగర్ ప్రాంతానికి చెందినవాడు. మృతుని సోదరితో నిందితుడు అక్రమ సంబంధం ఉండగా మృతుడు అడ్డుగా వస్తున్నాడన్నా నేపథ్యంలో పథకం ప్రకారం 2018 డిసెంబర్ 12న ఉదయం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో హత్యచేయడం జరిగింది. ఈ ఘటనలో మృతుడి సోదరి నిందితుడు రామాపురం మల్లేశ్వర్ పై ఫిర్యాదు మేరకు నల్లగొండ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలంలో రక్తంతో తడిసిన బండరాయి, లుంగీ, ఇతర దుస్తులు మరియు రక్తపు నమూనాలను స్వాధీనం చేసుకుని ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. ఎఫ్ఎస్ఎల్ నివేదికలో డీఎన్ఏ విశ్లేషణ ద్వారా సంఘటన స్థలం నుంచి



స్వాధీనం చేసుకున్న వస్త్రాలపై మరియు నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న చొక్కాపై లభించిన రక్తపు మరకలు ఒకే జీవసంబంధ మూలానికి చెందినవని నిర్ధారణ అయిందని ఎస్పీ వివరించారు. అదేవిధంగా 164 జతీ్రా.జ. ప్రకారం కీలక సాక్షుల వాంగ్మూలాలు మేజిస్ట్రేట్ సమక్షంలో నమోదు చేయబడినట్లు తెలిపారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు మరియు వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం కోర్టు నిందితుడిపై నేరాన్ని నిర్ధారించి,నిందితునికి భూజ సెక్షన్ 302 కింద జీవిత ఖైదు మరియు రూ.10,000 జరిమానా,ాజ/ా (ాూూా) చట్టం సెక్షన్ 3(2)(జ) కింద మరో జీవిత ఖైదు మరియు రూ.10,000 జరిమానా,భూజ సెక్షన్ 201 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించబడింది.మొత్తం రూ.30,000 జరిమానా విధించగా, అన్ని శిక్షలు సమాంతరంగా అమలులో ఉంటాయని కోర్టు స్పష్టం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును శాస్త్రీయంగా, సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు,డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి, సీఐ మహబూబ్ బాషా,ఎస్.ఐ నరసింహులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ అఖిల, ప్రస్తుత అధికారులు డిఎస్పి శివరాం రెడ్డి, సిఐ రాఘవరావు,ఎస్ఐ సైదులు, సిడిఓ సుమన్,కోర్ట్ లైసెనింగ్ ఆఫీసర్స్ నరేందర్ మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు..

# ఫీజుల నియంత్రణకు కసరత్తు

**హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

ప్రస్తుత కాలంలో పిల్లల స్కూల్ ఫీజులు తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిపోతున్నాయి. నర్సరీ, ఎల్‌కేజీలకే లక్షలకు లక్షలు డొనేషన్లు, ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. దీంతో పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ప్రైవేట్ స్కూళ్లలో తమ పిల్లలను చదివించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల నియంత్రణపై చర్యలు చేపట్టింది. ఈ మేరకు స్కూళ్ల పరిస్థితి.. అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ అందున్న విద్యాబోధన తదితర అంశాలను, ఆ పాఠశాలకు సంబంధించి గత రికార్డులను బేరీజు వేసుకొని ఫీజులను నిర్ణయించేందుకు సర్కార్ సిద్ధమైంది.తెలంగాణ వ్యాప్తంగా 11వేల ప్రైవేట్ స్కూళ్లు ఉన్నాయి. మరో నెల రోజుల్లో 2025-26 విద్యా సంవత్సరం ముగియనుంది. వచ్చే విద్యా సంవత్సరంకు సంబంధించి పలు పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభంకాను న్నాయి. అయితే, కొన్ని పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచే ఆనవాయితీకి బ్రేక్ వేస్తూ.. శాస్త్రీయంగా ఫీజులను నిర్ణయించే ప్రక్రియను స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు వేగవంతం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజులు, గత మూడేళ్ల ఆదాయ, వ్యయాల వివరాలను సేకరించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు.ప్రతి రెండేళ్లకోసారి 8శాతం మాత్రమే ఫీజు పెంచుకునేలా ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన విధివిధానాలపై కసరత్తు ముమ్మరమైంది. ఎంఈవోలు, డీఈవోల ద్వారా ఏ స్కూల్లో ఎంత ఫీజు ఉంది..? ఏఏ క్లాసులకు ఎంతెంత తీసుకుంటున్నారు..? అనే వివరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. ప్రైవేటు స్కూళ్లలో దేని ఆధారంగా బేస్ ఫీజులను నిర్ణయించాలనేదానిపై అధికారులు కసరత్తు చేశారు.ఆయా స్కూళ్ల నిర్వహణ ఖర్చుల ఆధారంగానే స్కూళ్ల ఫీజులు ఉండాలని విద్యాశాఖ భావిస్తోంది. దీనికోసం గత మూడేళ్ల ఆడిట్ రిపోర్టులు, టీచర్ల జీతాలు, ఇతర నిర్వహణ ఖర్చులను పరిగణలోకి తీసుకోనున్నారు. ఈ లెక్కల ఆధారంగానే ఒక బేస్ ఫీజును నిర్ణయిస్తారు. దానికి తగ్గట్టుగా తర్వాతి రెండేళ్ల ఫీజు డిసైడ్ చేయనున్నారు.విద్యాశాఖపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు విశ్రాంత న్యాయమూర్తి లేదా ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దు చేయడంతో పాటు సంబంధిత సొమ్మును విద్యా సంస్థల నుంచి తిరిగి రాబట్టేలా చూడాలని నిర్దేశించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించిన సిఫార్సులను ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సూచించారు. మరోవైపు.. ఫీజుల నియంత్రణ పక్కాగా అమలు చేసేందుకు స్టేట్ లెవల్ ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీకి చైర్మన్‌గా హైకోర్టు రిటైర్డ్ జడ్జిని గానీ, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీనిగాని నియమించాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. కాగా వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఫీజుల నియంత్రణను చేపట్టాలని ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేపట్టింది.

## వరంగల్ క్రికెట్ ప్రేమికులకు తీపి కబురు

**వరంగల్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**



వరంగల్ జిల్లాలోని క్రికెట్ ప్రేమికులకు, యువతకు గుడ్‌న్యూస్. త్వరలోనే అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు చురుగ్గా పనులు జరుగుతున్నాయని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులో ఈ స్టేడియం అందుబాటులోకి రానుందని చెప్పారు. క్రికెట్ స్టేడియం అందుబాటులోకి వస్తే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా జరిగే ఛాన్స్ ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. తెలంగాణను దేశపు క్రీడా రాజధాని మార్చడమే లక్ష్యంగా సీఎం రేవంత్.. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025ను ప్రవేశపెట్టారు. ఈ పాలసీలో భాగంగా 2036 ఒలింపిక్స్‌లో మన రాష్ట్ర క్రీడాకారులు పతకాలు సాధించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారు. దీని కోసం సుమారు 200 ఎకరాల భూమిని కేటాయించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, ప్రతి లోక్‌సభ నియోజకవర్గంలో స్పోర్ట్స్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించారు.అందులో భాగంగా.. వరంగల్ జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు రెడీ అయ్యారు. ఈ విషయాన్ని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. త్వరలోనే జిల్లాకు క్రికెట్ స్టేడియం వస్తుందని చెప్పారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం ఆవశ్యకతను సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా.. ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కడియం తెలిపారు. ప్రస్తుతం స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ప్రభుత్వం వద్ద ఉందని అన్నారు. కాగా, జిల్లా యువత చాలా కాలంగా క్రికెట్ స్టేడియం కోసం ఎదురు చూస్తోంది. ఈ మేరకు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల శివారులోని 163 నేషనల్ హైవేకు సమీపంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా)కు భూమి ఉంది. దీంతో ఆ ప్రాంతంలోనే స్టేడియం నిర్మాణం చేపడితే అనుకూలంగా ఉంటుందనే నిర్ణయానికి అధికారులు వచ్చారు.దీంతో కుడా పరిధిలోని 30 ఎకరాల భూమి వివరాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్‌రంజన్‌కు అందజేశారు. ప్రస్తుతం ఈ ఫైల్ పెండింగ్‌లో ఉండగా.. త్వరలోనే స్టేడియం నిర్మాణానికి అనుమతులు రానున్నాయి. అదే జరిగితే క్రికెట్ ప్రేమికుల చిరకాల కోరిక తీరనుంది. వరంగల్ కేంద్రంగా అంతర్జాతీయస్థాయి మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే ఛాన్స్ ఉంటుంది.

## డబుల్ కష్టాలు

**నల్గొండ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు ఏ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలను అందజేస్తుంది. దానిలో భాగంగానే గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు కట్టించి అందజేసింది. ఇంతవరకు బానే ఉన్నా వాటి నిర్మాణంలో నాణ్యతతో కూడిన పనులు చేయకపోవడం, అక్కడ సరైన వసతులు కల్పించకపోవడంతో లబ్ధిదారులు అనేక చోట్ల అవస్థలు పడుతూనే ఉన్నారు. ఇదే విధానం మండలంలోని విభళ్ళ పురం, అప్పన్నగూడెం గ్రామాల్లోనూ కొనసాగుతోంది. 2020లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. ఇండ్లు పూర్తయి రెండు సంవత్సరాలైనా అర్హులైన పేదలకు పంపిణీ చేయాలేదు. దీంతో సిపిఎం ఆధ్వర్యంలో 2023లో ధర్నా నిర్వహించగా అప్పుడు అర్హులను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేశారు. కాంట్రాక్టర్ నాణ్యతలేని సిమెంటుతో కట్టడంతో ఆ ఇండ్లు ఇప్పుడు శిధిలావస్థకు చేరాయి.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చిన సంతోషం లేకుండా కారు చీకట్లో మగ్గుతున్న కాలనీ వాసుల దుస్థితి కి నిదర్శనం మండల కేంద్రంతో పాటు విభళ్ళ పురం, అప్పన్నగూడెం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ఇచ్చిన ఇండ్లు ఆర్భాటంగా ప్రారంభించి చేతులు దులుపుకొన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కనీస సౌకర్యాలైన కరెంట్, త్రాగునీటి సౌకర్యం , సి సి రోడ్లు లేక వచ్చిపోయే వర్షాలతో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి బురదతో కంపు కొడుతున్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. అలాగే ఈగలు, దోమలు, స్వైరవిహారం చేస్తున్నాయని, కారుచీకట్లో పాములు, తేళ్ళ బెడదతో సతమతం అవుతున్నామని లబ్ధిదారులు ఇప్పటికే పలుసార్లు మండల అధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు పిర్యాదు చేసిన పలితం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు.కనీసం గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా చెత్త సేకరణకు రావడం లేదని దీంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకపోయి కంపు కొడుతున్నదని డబుల్ బెడ్ రూమ్ గృహ నివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు డబుల్ బెడ్ రూమ్ నివాసులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని అన్ని వసతులు కల్పించి అవస్థలు లేకుండా చూడాలని కోరుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి త్రాగునీరు, విద్యుత్తు, సైడ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు వసతులను కల్పించకుండా వదిలేసిసింధీ. అప్పటి నుండి ఇప్పటి వరకు సమస్యలు మాత్రం తేలడం లేదు. డబల్ బెడ్ రూమ్ గృహనివాసులు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకొని ఈ ప్రభుత్వమైనా వసతులను కల్పించాలి.

## తమ్మినేనిపై వేటు

**హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**




తెలంగాణకు చెందిన సీపీఎం సీనియర్ నేత, పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పై ఆ పార్టీ కేంద్ర కమిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఆయన్ను అభిశంసిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 2024లో జరిగిన రాష్ట్ర పార్టీ నూతన కార్యదర్శి ఎన్నికల సమయంలో ఆయన అనుసరించిన తప్పుడు రాజకీయ వైఖరి, పార్టీ నిబంధనల ఉల్లంఘనలే ఈ చర్యకు కారణంగా పేర్కొంది.రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యయుత చర్చకు బదులుగా లాబీయింగ్, ప్రలోభాలు, అస్తిత్వవాద రాజకీయాలు నడిచాయని కేంద్ర కమిటీ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ పరిణామాలతో పార్టీ రాష్ట్ర కమిటీ నిట్టనిలువునా చీలిపోయిందని, ముఠాతత్వం ఆందోళనకర స్థాయికి చేరిందని తన నివేదికలో స్పష్టం చేసింది. పార్టీలో ఐక్యతను నెలకొల్పేందుకు పొలిట్‌బ్యూరో సభ్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, తమ్మినేని సహా నాయకత్వంలోని ఒక వర్గం వెనక్కి తగ్గడానికి నిరాకరించిందని తెలిపింది.సీనియర్ నాయకులే తెరవెనుక మంత్రాంగాలు, ప్రచారాలు చేయడం పార్టీ సంప్రదాయాలకు పూర్తి విరుద్ధమని కేంద్ర కమిటీ దుయ్యబట్టింది. ఈ పరిణామాలపై తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్‌బాబు, ప్రసాద్‌ల నుంచి వివరణ కోరినట్లు వెల్లడించింది. అయితే, వారు సమర్పించిన వివరణలు అసమగ్రంగా ఉండటంతో పాటు వాటిలో ఆత్మవిమర్శ లోపించిందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే ముగ్గురినీ అభిశంసిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ చర్యతో తెలంగాణ సీపీఎంలో నెలకొన్న అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి.

## గుడిసెల కూల్చివేత చుట్టూ రాజకీయ దుమారం

**ఖమ్మం, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

ఖమ్మంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఉన్న పేదల ఇళ్ల కూల్చివేత పొలిటికల్ హైడ్రామాకు దారితీసింది. భూదాన్ భూములు రెవెన్యూశాఖ పరిధిలో ఉంటాయి. అందులో కూల్చివేతలు చేపడితే..సంబంధిత శాఖ మంత్రికి సమాచారం ఉంటుంది. పైగా రెవెన్యూ శాఖ మంత్రి ఖమ్మం జిల్లాకే చెందిన మినిస్టర్. దీంతో పలువురు ప్రజా సంఘాల నేతలు భూదాన్ భూముల్లో కూల్చివేతలపై మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లారట.అయితే కూల్చివేతల విషయం తనకు తెలియదని..ఖమ్మం కలెక్టర్‌కు ఫోన్ చేసి ఆరా తీశారట మంత్రి పొంగులేటి. దీంతో రెవెన్యూ శాఖ మంత్రి, పైగా జిల్లా మినిస్టర్ పొంగులేటికి తెలియకుండా కూల్చివేతలు చేపట్టే అవకాశం ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది. అలా అయితే పొంగులేటిని కాదని కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చిందెవరు.? అధికారులే సొంత నిర్ణయం తీసుకుని డిమాలిషన్ చేశారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వెలుగుమట్ల ప్రాంతంలో గజం లక్షల రూపాయలు, ఎకరం కోట్ల రూపాయలు పలుకుతుందట. ఆ ప్రాంతంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులకు భూములు ఉన్నాయని..లేదు మంత్రి పొంగులేటి సంబంధికులకే అక్కడ ల్యాండ్స్ ఉన్నాయని మరొకరు ఆరోపణలు చేసుకుంటుడం చర్చకు దారితీస్తోంది.తమ ల్యాండ్ పక్కనే భూదాన్ భూముల్లో పేదలు గుడిసెలు ఉంటే..తమ భూముల ధర పడిపోతుందనే సాకుతో ఆ భూముల్లో ఉంటున్న పేదల ఇళ్లను తొలిగించారనే ఆరోపణలు రాజకీయ దుమారాన్ని లేపుతున్నాయి. అయితే పేదల ఇళ్లు తొలగింపుకు మంత్రికి ఎటువంటి సంబంధం లేదని తుమ్మల అనుచరులు కొట్టిపారేస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై రాజకీయ జోక్యం ఎలా ఉంటుందని ఎదరు ప్రశ్నలు వేస్తున్నారట. కూల్చివేతలపై తనకు సమాచారమే లేదని పొంగులేటి చెబుతున్నారు.ఖమ్మం జిల్లాలోనే ముగ్గురు మంత్రులు ఉన్నారు. వీరిలో అందరికి కీలకమైన మంత్రి పదవులే ఉన్నాయి. అయితే పాలేరు ఎమ్మెల్యే, రెవన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవన్యూ శాఖ మంత్రికి తెలియకుండా భూదాన్ భూముల్లో కూల్చివేతలు సాధ్యమేనా.? అన్న డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు కూల్చివేతపై సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మంత్రి పొంగులేటిని ప్రశ్నించారు. కలెక్టర్ అనుదీప్‌కు ఫోన్ చేసి పేదల ఇళ్ల కూల్చివేతపై సీరియస్ అయ్యారు పొంగులేటి. తన శాఖకు సంబంధించి తనకు తెలియకుండా ఎలా కూల్చివేస్తారు..ఇదేం పద్ధతి అంటూ మండిపడ్డారు. ఇళ్లు కూల్చివేసిన భూదాన్ భూములు ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని..ఖమ్మం నియోజకవర్గం మంత్రి తుమ్మలది కాబట్టి తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పుకొస్తున్నారట మంత్రి పొంగులేటి. ఇళ్లు కూల్చివేసిన తర్వాత పలు రాజకీయ పార్టీలు రంగంలోకి దిగాయి. ఘటనాస్థలిని సందర్శించి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. అధికార పార్టీ మాత్రం తమకు ఎటువంటి సంబంధం లేదు..కోర్టు తీర్పును అధికారులు అమలు చేశారని చెప్పుకొస్తోంది. మంత్రి పొంగులేటి తనకేం సంబంధం లేదంటూ కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఇటు తుమ్మలకు సంబంధం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. అలాంటప్పుడు భూదాన్ భూముల్లో కూల్చివేతలకు ఆదేశాలు ఇచ్చిందెవరు.? రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి తెలియకుండానే డిమాలిషన్ చేపట్టారా.?తుమ్మల ప్రమేయం ఉందా? లేక ఆయన నియోజకవర్గ పరిధిలో కూల్చివేతలు జరిగాయి కాబట్టి అలిగేషన్స్ వస్తున్నాయా? అధికారులే కోర్టు ఆర్డర్స్ ప్రకారం ముందుకెళ్లారా అన్నది హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికైతే కూల్చివేతల వెనుక ఎవరున్నరన్నది క్లారిటీ లేదు. కాకపోతే ఖమ్మం జిల్లా మంత్రుల మధ్య మాత్రం కూల్చివేతలు కొత్త చిచ్చు పెట్టినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. భూదాన్ భూముల్లో పేదల కూల్చివేత ఇష్యూ ఎటుదారితీస్తుందో చూడాలి మరి.

## పంచముఖి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

**సికింద్రాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)**

తెలంగాణలోని ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. సోమవారం మొండా మార్కెట్ పంచముఖి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనుల ప్రారంభం నేపథ్యంలో ఆలయ చైర్మన్, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజ చేశారు. ఈ సందర్భంగా వారికి వేదపండితులు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల అభివృద్ధికి పూర్వ వైభవం తీసుకొస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే అన్ని ఆలయాలను కోట్ల రూపాయలతో అద్భుత క్షేత్రాలుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో భక్తులు స్వచ్ఛందంగా విరాళాలతో పునర్నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. రాజకీయాలకతీతంగా భక్తులంతా కలసికట్టుగా ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో దేవాలయాలను అభివృద్ధి చేసే క్రమంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని ఆలయాలను అభివృద్ధి చేయనున్నట్టు పేర్కొన్నారు.





# సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటి

అమరావతి, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయనతో భేటి అయ్యారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, అటవీ శాఖకి సంబంధించిన అంశాలపై చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధి నిధుల కేటాయింపు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ల పనుల గురించి తెలిపి అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్స్ నిర్మించడం ద్వారా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయవచ్చని వివరించారు . నీటిపారుదలశాఖ పరిధిలోని డ్రైనేజ్ ల్లో పూడిక తీత అంశాన్ని ప్రస్తావించిన ఉపముఖ్యమంత్రి, వేసవిలో పూడిక తీత పనులు చేపట్టి రైతులు పంటలు వేసేలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అటవీ శాఖ చేపట్టిన హనుమాన్ ప్రాజెక్ట్ వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోపై పలు అంశాలపై మాట్లాడుకోవాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ రోజు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈసమావేశం జరిగింది.

# పోలీసుల సంక్షేమమే ముఖ్యం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో**

**ఉచిత మెగా వైద్య శిబిరం**

**ప్రారంభించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

మార్చి 8న జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పోలీసుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కర్నూలు ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా మహిళా పోలీసు సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. మహిళా సాధికారతలో ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందని, మహిళలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. జిల్లా పోలీసు శాఖ పోలీసుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందన్నారు. 185 మంది కి రక్తపోటు, షుగర్, ఈసిజి, టుడిఈకో, పిఎఫ్ టి , బి ఎమ్ డి వంటి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వైద్యుల బృందాన్ని ఎస్పీ అభినందించి, శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్రబాబు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, మెడికవర్ హాస్పిటల్ డాక్టర్లు మంజునాథ్, రఘునందిని, సువర్ణ, సింధూర, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, మహిళా పీఎస్ సీఐ రామయ్యానాయుడు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్ఐలు, మహిళా పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి వ్యవహారం
## తిరుమల చేరుకున్న వన్ మ్యాన్ కమిషన్

తిరుమల, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన వన్ మ్యాన్ కమిషన్ తన విచారణను ముమ్మరం చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలోని ఈ కమిషన్ ఈరోజే తిరుమలకు చేరుకుంది.

**క్షేత్రస్థాయి విచారణ**

టీటీడీ మార్కెటింగ్ విభాగం, గోదాములు మరియు లడ్డూ పోటు (వంటశాల)లో కమిషన్ సభ్యులు స్వయంగా పరిశీలన జరపనున్నారు. గత ప్రభుత్వ హయాంలో నెయ్యి సరఫరాకు సంబంధించి టెండర్ నిబంధనలను ఎలా సడలించారు? తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేయడానికి కంపెనీలకు ఎలా అనుమతి ఇచ్చారు? అనే అంశాలపై అధికారులను ప్రశ్నించనున్నారు. కల్తీ నెయ్యి వెనుక ఉన్న అసలు కారకులు ఎవరు, అధికారుల నిర్లక్ష్యం ఎంతవరకు ఉందనే అంశాలపై లోతైన విచారణ జరిపి కమిషన్ త్వరలోనే ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదికను అందజేయనుంది.

## చిలకలూరిపేటలో వీధి కుక్కల దాడి

**10వ వార్డులో స్వైరవిహారం చేస్తున్న వీధికుక్కలు**

**పది మందికి గాయాలు**

పల్నాడు, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

పల్నాడు జిల్లా చిలకలూరిపేట 10వ వార్డులో వీధికుక్కల దాడిలో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. పిచ్చికుక్క వీధిలో వెళ్తున్న వారిని, వెంటాడి మరీ కరిచింది. ఈ దాడిలో సుమారు 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులందరినీ వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పట్టణ ప్రజలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. జిల్లాలో వీధి కుక్కలపై పశు సంవర్ధక శాఖ అధికారుల ఎటువంటి పర్యవేక్షణ లేకపోవడంతో కుక్కల సంతానోత్పత్తి పెరిగి వీధుల నిండా కుక్కల గుంపులు దర్శనమిస్తున్నాయి. వీటికి తోడు కుక్కలకు వింత వ్యాధులు ప్రబలడం ఆందోళన కలిగిస్తోంది. . వీటి ద్వారా ఇతర అంటు వ్యాధులు వ్యాపిస్తాయని స్థానికులు భయపడుతున్నారు. ఆపరేషన్లు చేశామని చెబుతున్నా, కుక్కల సంతతి ఏమాత్రం తగ్గకపోగా, అవి యథేచ్ఛగా సంతానోత్పత్తి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతోంది. వీధి కుక్కల సమస్య పరిష్కారానికి, పట్టణం శివారులో ప్రత్యేకంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గతంలో కోర్టు ఆదేశాలు ఇచ్చినా చిలకలూరిపేట మున్సిపాలిటీలో మాత్రం ఆ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. అధికారుల ఉదాసీనత వల్లే సామాన్యుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుండి తమను రక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పల్నాడు జిల్లాలో దీపావళి గోడౌన్లలో తనిఖీ
## నిర్వహించిన అడిషనల్ ఎస్పీ, డిఎస్పీలు

పల్నాడు, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

చిలకలూరిపేట దీపావళి గోడౌన్లలో పోలీసు అధికారులు తనిఖీలు జరిపారు. ఇక్కడ ఉన్న రెండు గోడౌన్లలో స్వయంగా అడిషనల్ ఎస్పీ నిరంజన్, డిఎస్పి హనుమంతరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గోడౌన్లలో ఉన్న మొత్తం బాణాసంచాలో పేలుడు పదార్థాలు ఏం మేరకు ఉన్నాయో నిపుణులతో పరీక్షలు జరిపి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ద

## ఆటవీ అధికారులను అడ్డుకున్న రైతులు

ములుగు, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లిలో ఆటవీ శాఖ అధికారులు జేసీబీలతో కందకాలు తవ్వడం వివాదానికి దారి తీసింది. 25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములను అటవీ శాఖ అధికారులు లాక్కుంటున్నారని రైతులు అడ్డుకున్నారు. సాగు చేసుకుంటూ బ్రతుకుతున్నామని, తమ జీవనాధారమైన భూములను లాక్కోవద్దని రైతులు ఆందోళనకు దిగారు.

# మహిళా పోలీసులకు వైద్య పరీక్షలు

గుడివాడ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ఈ నెల 8 వ తేదీని జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గుడివాడ పట్టణంలోని స్థానిక ఏఆర్కేఏ హాస్పిటల్లో ఈ వైద్య పరీక్షలు నిర్వహించబడినవి. అదేవిధంగా బ్లడ్ డొనేషన్ క్యాంపు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సిబ్బందిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు, వారి శ్రేయస్సు పట్ల పోలీస్ శాఖ కట్టుబాటును చాటిచెప్పడం జరిగింది.






## జిల్లాలో షీ టీమ్స్ మహిళలు, బాలికల సంపూర్ణ భద్రతకు కృషి

**ఎస్పీ డి.జానకి**




మహబూబ్‌నగర్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినులకు సంపూర్ణ భద్రత కల్పించేందుకు షీ టీమ్స్ బృందాలు నిరంతరం కృషి చేస్తున్నాయని జిల్లా ఎస్పీ డి.జానకి, ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాసంస్థలు, బస్సు స్టేషన్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర రద్దీ ప్రదేశాలలో షీ టీమ్స్ సిబ్బంది సివిల్ డ్రస్లో నిత్యం నిఘా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఫిబ్రవరి నెలలో జిల్లాలో మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలపై కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 20 ఫిర్యాదులు అందగా, అందులో 4 కేసుల్లో కౌన్సిలింగ్ నిర్వహించగా, 14 మందిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని చర్యలు తీసుకున్నామని, 2 ఎఫ్ఐఆర్లు నమోదు చేయడంతో పాటు 6 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 12 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలోని 70 హాట్స్పాట్ ప్రాంతాలను సందర్శించి నిఘా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల్లో షీ టీమ్స్ బృందాలు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నాయని ఎస్పీ గారు తెలిపారు. బాలికలు, విద్యార్థినులు తమపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల రక్షణ కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయబడిందని, మహిళలు మరియు బాలికల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎవరైనా రోడ్డుపై అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా, వేధింపులకు పాల్పడినా వెంటనే డయల్ 100 లేదా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినులు మరియు మహిళలు తమ విద్యపై దృష్టి సారించి భవిష్యత్తును నిర్మించుకోవాలని, ప్రతి ఒక్కరి రక్షణ కోసం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఎస్పీ గారు తెలిపారు. విద్యాసంస్థల వద్ద మరియు రద్దీ ప్రదేశాలలో షీ టీమ్స్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల దుష్పరిణామాలు, సైబర్ క్రైమ్స్, సోషల్ మీడియా వినియోగం, మానవ అక్రమ రవాణా, సెల్ఫ్ డిఫెన్స్, మహిళా మరియు బాలల రక్షణకు ఉన్న చట్టాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలు షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని, ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.





**చంద్రగ్రహణం కారణంగా శ్రీవారి ఆలయ తలుపులు**

# మూసివేసిన అధికారులు

తిరుమల, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

మంగళవారం నాడు చంద్రగ్రహణం నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంతో పాటుగా టీటీడీ స్థానిక ఆలయాలను కూడా మూసివేసారు. ఈ విషయాన్ని టీటీడీ అధికారులు మీడియాకు తెలిపారు. ఉదయం 3:21 గంటల నుంచి రాత్రి 6:47 గంటల వరకు ఆలయాలను మూసివేసారు. . గ్రహణం విడిచిన తర్వాత శుద్ధి నిర్వహించి భక్తులను దర్శనాలకు అనుమతి ఇస్తారు. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా ఆపివేశారు.

## ప్రభుత్వాస్పత్రి మార్చురీలో మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

జడ్చర్ల, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ప్రభుత్వాస్పత్రి మార్చురీలో ఓ మృతదేహాన్ని కుక్కలు పీక్కుతిన్న సంఘటన మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగసాల గ్రామానికి చెందిన పోలే భీమేశ్వర్ అనే వ్యక్తి లారీ డ్రైవర్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భీమేశ్వర్ చెరువులో పడి అనుమానాస్పదంగా మృతి చెందాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మార్చురీలో ఉన్న శవాన్ని కుక్కలు పీక్కుతిన్నాయి. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీనిపై ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రకళ స్పందించారు. సిబ్బంది మార్చురీలోకి వెళ్తుండగా కుక్కలు అందులోనికి వెళ్లాయని వివరణ ఇచ్చాడు. ఈ మధ్యనే 30 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా మార్చారు. కానీ మార్చురీలో మాత్రం సదుపాయాలు కల్పించకపోవడంతో పాత మార్చురీనే నిర్వహిస్తున్నారు. మార్చురీలో శవాన్ని తీసుకెళ్లాలంటేన బంధువులు భయపడుతున్నారు.

## హోలీ పండుగ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు**



జగిత్యాల, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోలీ వేడుకలు నిర్వహించడం జరిగింది. హోలీ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. రంగుల పండుగ హోలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షించారు.

## ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేసిన హరీష్‌రావు

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం నాడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ చేయించారు. బీఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీద ఏడుగురు ఎంబీబీఎస్ విద్యార్థులకు హరీష్ రావు చెక్కులు అందజేసారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే మొత్తం 122 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా ఖర్చుల కోసం బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సహాయం అందించారు.ద

## సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయాల మూసివేత

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

నేడు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనున్న నేపథ్యంలో వేములవాడ, యాదగిరిగుట్ట, బాసర ,భద్రాచలం, కీసర లతో పాటు దాదాపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాలను మూసివేశారు. వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, కీసర సహా అన్ని ప్రధాన ఆలయాలతో పాటు చిన్న ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం మూసివేశారు. చంద్రగ్రహణం అనంతరం సాయంత్రం 7 గంటలకు సంప్రోక్షణ చేసి, తిరిగి ఆలయాలను తెరవనున్నారు.

## స్మశానవాటికలో వ్యక్తి ఆత్మహత్య

వికారాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

పరిగి బస్ డిపో ఎదురుగా ఉన్న స్మశానవాటికలోని మర్రి చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్మశానవాటిక పక్క కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు దోమ మండలం పాశంబండ తాండాకు చెందిన దీపక్ (26) గా గుర్తించారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు పరిగిలో అద్దెకు ఉంటూ మేస్త్రీగా పని చేస్తున్నాడు. దీపక్ ఆత్మహత్య కు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సంపుటి : 1, సంచిక : 277 వార్త వేదిక సూర్య || యాదాద్రి భువనగిరి బుధవారం, మార్చి 4, 2026 ||

# కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే ఆహ్వానం పలుకుతాం

## మావోయిస్టులపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)



నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పని చేశారు. ఆపరేషన్ కగార్ ను మేం వ్యతిరేకించాం. పాకిస్థాన్ తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మావోయిస్టు సిద్ధాంతంతో మాకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రజల కోసం పోరాడిన వాళ్లపై గౌరవం ఉంటుంది. మేమయినా, మావోయిస్టులు అయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశాం. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే ఆహ్వానం పలుకుతాం. మేం ఎవరిని అడగలేదని అన్నారు.

# విద్యార్థిని వేధించపు కేసులో యువకుడి అరెస్టు

కుత్బుల్లాపూర్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాలలో మూడవ సంవత్సరం బీటెక్ విద్యార్థినిపై ఇద్దరు యువకులు వేధింపులు, అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు, ఆసీస్ అనే విద్యార్థి గత ఒక సంవత్సరం నుంచి తన కుమార్తెను వేధిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు ఆసీస్ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ప్రవీణ్ అనే మరో యువకుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు, నిందితులు బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులే కావడం గమనార్హం. బాధితురాలి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు బాచుపల్లి పోలీసులు తెలిపారు.

# రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

## బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్‌తో పాటు మరో 8 మందికి రాజ్యసభలో స్థానం

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)



రాజ్యసభ ఎన్నికల వేళ అయింది. ఈ క్రమంలో బీజేపీ అధిష్ఠానం దూకుడు పెంచింది. మంగళవారం తొమ్మిది మంది రాజ్యసభ అభ్యర్థుల లిస్ట్‌ను ప్రకటించింది. ఈ తొమ్మిది మందిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా ఉన్నారు. ఆయన బిహార్ నుంచి రాజ్యసభకు వెళ్లనున్నారు. భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 18, 2026న రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో 10 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ అవ్వనుండగా వాటికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఈ స్థానాలు ఖాళీ అవ్వనున్నాయి. ఈ జాబితాలో తెలంగాణ నుంచి రెండు స్థానాలు ఖాళీ అవ్వనున్నాయి. ఇందులో బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ పదవుల స్థానాలు ముగుస్తాయి. వీరి పదవి కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీల ఎన్నిక పూర్తి కానుంది. అభ్యర్థుల పేర్లు, ఎంపికైన రాష్ట్రం పేరు: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు రాజ్యసభకు ఎంపిక చేశారు. ఆయన బిహార్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయనతో పాటు నివేశ్ కుమార్ కూడా ఉన్నారు. అసోం నుంచి తేరాష్ గోవాలా, జోగెన్ మోహన్, హర్యానా నుంచి సంజయ్ భాటియా, ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మి వర్మ, ఒడిశా నుంచి మన్మోహన్ సావల్, సుజిత్ కుమార్, పశ్చిమ బెంగాల్ రాహుల్ సిన్హా ఉన్నారు.

# హోలీతోనే నామకరణాలు

ఖమ్మం, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

హోలీ పండుగకు ఆ తండాకు ఓ ప్రత్యేకత ఉంది... పుట్టిన బిడ్డకు నామకరణం చేయాలంటే హోలీ పండుగ రావాల్సిందే.. ఘనంగా హోలీ అడాల్సిందే. ఆనందం, ఆప్యాయత,అనురాగం,అనుబంధం,అపూర్వం,ఆత్మీయత,అద్వితీయం,అమ్దరికలయిక. ఆకర్షితమైన అద్భుతమైన వేడుకలకు కేరాఫ్ హోలీ . గ్రామ గ్రామాలకు నడుమ గడియ దూరంలో ఉండే గిరిజన కుటుంబాలను ఒకే గూటికి చేర్చి సంబరాలు చేసే పండుగ హోలీ ఈ హోలీ ని గిరిజనులు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు, యువకుల నుంచి వృద్దుల వరకు ఈ హోలీ సంబరాల్లో పాల్గొని సందడి చేశారు.ఇలాంటి సంబరాలుకు కేరప్ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యాతండా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యాతండా లో గిరిజన సంస్కృతి కి అద్దం పట్టే విదంగా సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఈ హోలీ సంబరాలు తండాలో మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకున్నారు. హోలీ సంబరాలకు గిరిజనులు రూ. కొట్టి వరకు ఖర్చు చేస్తారు.మెదటి రోజు తెల్లవారుజామునమూడు గంటల నుంచే కాముని దహనం కార్యక్రమం ప్రారంబమవుతుమది. కుల పెద్దలైన. గేడియగా పిలవబడే తండా పెద్దలు లాంఛనంగా ప్రారంభిస్తారు.పుట్టిన బిడ్డలకు నామకరణం చేస్తారు. తండాలో హెలీ రోజు నుంచి పుట్టిన ప్రతి బిడ్డకు మళ్లీ హెలీ పండుగ రోజు మాత్రమే నామకరణం చేయడంఆనవాయితీ,అప్పటివరకు పుట్టిన బిడ్డలకు నామకరణం చేయరు.మూడోరోజు తండా వాసులు రంగోలి ఆడుతారు.కాముని దహనం చేసిన ప్రాతం నుంచి సేకరించిన బూడిదను తండా యువకులు శరీరం పై చల్లుకిని ఆ తర్వాత రంగులు చల్లుకుంటు ఆడుకుంటారు.మూడు రోజుల వేడుకతో లోక్యాతండ జనసందడితో కిటకిటలాడింది. హోలీ వేడుకలకు తండావాసులు తమ బందువులను తమ గ్రామానికి ఆహ్వానిస్తారు. తండా వాసులు ఎక్కడ స్థిరపడినా హోలీ రోజు మాత్రం లోక్యాతండాకు చేరుకోటారు. ప్రతి హోలీ పండుగకు గ్రామంలో మహిళలు కొత్త వస్తువులను కొనుగోలు చేసుకుంటారు. నూతన వస్త్రాలు ధరించి హోలీ జరుపుకుంటారు. మూడో రోజు కావడంతో హోలీని గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. పెద్దల నుంచి చిన్నారుల వరకు రంగులు చల్లుకుని ఆటపాటలతో డ్యాన్సులు నృత్యాలు చేస్తూ హోలీ నిర్వహించారు.

# సమిష్టి కృషితో టీబీ నిర్మూలన సాధ్యం

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

టిబి (క్షయవ్యాధి) నిర్మూలన లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వం, ప్రైవేట్ ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మందులతో పాటు సరైన పోషకాహారం, మానసిక ధైర్యం కల్పించే కౌన్సెలింగ్ కూడా టిబి రోగులకు ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా టిబి నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన్ మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కు అనుసంధానంగా, కేర్ హాస్పిటల్స్ మరియు జగతి ఫౌండేషన్ సంయుక్తంగా “ప్రాజెక్ట్ ఓజాస్” అనే సిఎస్ఆర్ కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ హరిచందన దాసరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హైదరాబాద్లో టిబి రోగులకు నిరంతర పోషకాహారం అందించడంతో పాటు, మానసిక సహాయం, కౌన్సెలింగ్ సేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా టిబి బాధితులకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన పోషకాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టిబి నిర్మూలన లక్ష్యాన్ని త్వరితగతిన చేరుకోవాలంటే సమాజంలోని ప్రతి వర్గం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కేర్ హాస్పిటల్స్ మరియు జగతి ఫౌండేషన్ ముందుకు వచ్చి జిల్లా పరిపాలనకు తోడ్పడటం అభినందనీయమని, ఇటువంటి భాగస్వామ్య కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు.

# హోలీ సంబరాలు

ఖమ్మం, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి ఆటపాటలతో రంగులు చల్లుకుంటూ హోలీ పండగ ఉత్సాహంగా జరుపుకున్నారు. స్కూల్ సెలవు కావడంతో రంగురంగుల కలర్, వాటర్ గన్స్, నగరంలోని పలుకూడాల్లో , వీధుల్లో డీజే పెట్టి డాన్సులు వేస్తూ రంగుల చల్లుకున్నారు ముఖ్యంగా మార్వాడీలు పూజల నిర్వహించి భక్తిశ్రద్ధలతో హోలీ ని జరుపుకున్నారు.

# రాహుల్ ప్రధాన మంత్రి కావాల్సిన అవసరం ఉంది

## ఎంపీ మల్లు రవి

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాన మంత్రి కావాలని నిన్న జరిగిన డీసీసీ శిక్షణా ముగింపు సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న.. స్వాగతిస్తున్నామని ఎంపి మల్లు రవి అన్నారు. రెండుసార్లు రాహుల్ గాంధీ గారికి ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్న కూడా ఆసక్తి చూపలేదు. ప్రజలకు దగ్గరగా ఉండి వారి సమస్యలు తెలుసుకొని తర్వాత నే పాలకుడిగా రావాలి అనుకున్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ లో అనేక సమస్యలపై చేస్తున్న పోరాటాన్ని దగ్గర ఉండి చూస్తున్నాం.. ఇప్పుడు ఆయన మొదటి సారి ప్రధాన మంత్రి ఆయ్యేందుకు అంగీకారం తెలిపారు. దేశానికి రాహుల్ ప్రధాన మంత్రి కావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్ గాంధీ



దేశ్లో సామాజిక సమస్యలపై పూర్తి అవగాహన తెచ్చుకున్నారు. భారత్ జోడో, న్యాయ యత్రాలతో ఆయన దేశం అంత పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. లీడర్ ఆఫ్ అపొజిషన్ గా ఉండి ఆయన నేడు దేశ సమస్యలపై అద్భుతమైన పోరాటం చేస్తున్నారు. సమాజంలో ఎవరి వాటా ప్రకారం వాళ్లకు ఫలాలు అందాలని ఉద్యమిస్తున్నారు. రాహుల్ గాంధీ ఆశయాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కుల ఘనన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయన తండ్రి, ఆయన నానమ్మ, ఆయన ముత్తత లు ప్రధాన మంత్రులుగా పని చేసారు. రాహుల్ గాంధీ కి ప్రధాన మంత్రి పదవిపై ఆసక్తి లేదు. వాళ్ళు అంత పేదరిక నిర్మూలన కోసం పని చేసారు. నేడు దేశానికి రాహుల్ గాంధీ సేవలు చాలా అవసరం.. రాహుల్ గాంధీ ప్రధాన మబత్రి చేయడానికి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనను రాహుల్ గాంధీ అంగీకరించడం హర్షణీయం.. సీఎం రేవంత్ రెడ్డి కి ఎంపీల ఫోరమ్ తరపున ధన్యవాదాలని అన్నారు.

# రేషన్ షాపులోకందిపప్పు, రాగులు లేనట్లే..

విజయవాడ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ఏపీ ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకూ రేషన్ దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేపడుతున్న సంగతి తెలిసిందే. మార్చి నెల ప్రారంభం కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ సరుకుల పంపిణీ మొదలైంది. అయితే విశాఖపట్నం, అల్లూరి జిల్లా రేషన్ కార్డుదారులకు మాత్రం ఈ నెలలో కందిపప్పుతో పాటుగా రాగులు పంపిణీ కూడా జరగడం లేదు. కందిపప్పు పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా నిలిచి పోగా.. గత మూడు నెలలుగా పంపిణీ చేసిన రాగులు కూడా విశాఖ, అల్లూరి జిల్లావాసులకు ఈసారికి అందుబాటులో లేకుండా పోయాయి. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకుల పంపిణీ మొదలైంది. మార్చి ఒకటో తేదీ నుంచి నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్నారు. లబ్ధిదారులకు బియ్యంతో పాటుగా అరకిలో పంచదార, కిలో గోధుమపిండి కూడా అందించనున్నారు. కొన్ని చోట్ల జొన్నలు, రాగుల పంపిణీ కూడా జరుగుతోంది. అయితే విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వంటి చోట్ల రాగుల పంపిణీ జరగడం లేదు. గత మూడు నెలలుగా రేషన్ కార్డుదారులకు రాగులను పంపిణీ చేశారు. అయితే మార్చి నెలలో మాత్రం ఇచ్చే పరిస్థితి లేనట్లు తెలిసిందిఅవసరాలకు తగిన మొత్తంలో రాగులు సరఫరా కాలేదని సమాచారం. ముఖ్యంగా ఒడిశా నుంచి రావాల్సిన రాగులు రాలేదని.. దీంతో విశాఖపట్నం, అల్లూరి జిల్లాలలో రాగుల పంపిణీ జరగనట్లు సమాచారం. మరోవైపు ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఆదివారాలతో సహా రేషన్ షాపులు.. లబ్ధిదారులకు అందుబాటులో ఉండనున్న సంగతి తెలిసిందే. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ, అలాగే సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ రేషన్ దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి.మరోవైపు ఏపీలో రేషన్ కార్డుదారులకు బియ్యం, పంచదార, గోధుమపిండి, రాగులు, జొన్నలు పంపిణీ చేస్తున్నప్పటికీ.. కందిపప్పు సరఫరా మాత్రం జరగడం లేదు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రాయితీపై కందిపప్పు అందిస్తే మధ్యతరగతి జీవికి కాస్త ఊరటగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఏపీలో కందిపప్పు పంపిణీ నిలిచిపోయి సుమారుగా ఏడాది కావొస్తోంది.బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు నాణ్యత ఆధారంగా ధర రూ.110 నుంచి రూ.120 వరకూ పలుకుతోంది. రేషన్ దుకాణాల్లో కిలో కందిపప్పు. రూ.67లకే అందించేవారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా కందిపప్పు సరఫరా చేయాలని జనం కోరుతున్నారు. అయితే పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. టీడీపీ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన కొత్తల్లో కొన్ని నెలలు పాటు కందిపప్పు సరఫరా చేశారు. ఆ తర్వాత కందిపప్పు పంపిణీ నిలిచిపోయింది.

# త్వరలో లోకేష్‌కు పట్టాభిషేకం ఊహాగానాలు

విజయవాడ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ఆంధ్రప్రదేశ్ లో నారా లోకేష్ సీఎం అనే చర్చ అప్పుడప్పుడూ తెరపైకివస్తోంది. ఇటీవలి కాలంలో లోకేష్ కు పట్టాభిషేకం చేస్తారన్న సోషల్ మీడియాలో తరచూ టాపిక్ వైరల్ అవుతోంది. నిజానికి లోకేష్ డిప్యూటీ సీఎం అనే ప్రచారం కొంత కాలం సాగింది. టీడీపీ నేతలు కూడా వరుసగా ప్రకటనలు చేశారు. కానీ ఇలాంటి ప్రకటన లు చేస్తే ఊరుకునేది లేదని హైకమాండ్ హెచ్చరించడంతో అందరూ సైలెంటు అయిపోయారు. కానీ ఇప్పుడు సీఎం చర్చ వస్తోంది. టీడీపీ లో చంద్రబాబు తర్వాత లోకేష్ దే నాయకత్వం. చంద్రబాబు ఇప్పటికి ప్పుడు వైదొలిగే అవకాశాలు లేవు. ఎందుకంటే చంద్రబాబుకు దీర్ఘకా లిక లక్ష్యాలు ఉన్నాయి. గతంలో లోకేష్‌ను డిప్యూటీ సీఎం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిం చింది. అప్పట్లో కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేసిన ప్పటికీ, పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని వారించడంతో ఆ చర్చ సద్దుమణిగింది. అయితే లోకేష్ సీఎం అనే చర్చ మళ్ళీ తెరపైకి రావ డం వెనుక కేడర్‌లో ఉన్న ఉత్సాహమే ప్రధాన కారణం. యువగళం పాదయాత్ర ద్వారా తనను తాను నిరూపించుకున్న లోకేష్‌కు తగిన గుర్తింపు దక్కాలనేది అభిమానుల కోరిక. కానీ, పార్టీ క్రమశిక్షణ దృష్ట్యా ఇలాంటి కీలక అంశాలపై అధిష్టానం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానంలో ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అమరావతి నిర్మాణం. రాజధానిని ఒక కొలిక్కి తీసుకురావడమే తన జీవిత ఆశయమని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు. ఈ భారీ ప్రాజెక్టు పూర్తి కావాల న్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడాలన్నా మరో పదేళ్ల సుదీర్ఘ కాలం పడుతుందనేది వాస్తవం. ఇటువంటి క్లిష్ట సమయంలో అను భవజ్ఞుడైన చంద్రబాబు పగ్గాలు వదిలిపెడతారనేది కేవలం ఊహ మాత్రమే. అమరావతి స్వప్నం సాకారం కాకుండా ఆయన సీఎం పీఠం నుంచి తప్పుకునే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తారని, అక్కడ కీలక పదవి చేపట్టి రాష్ట్రంలో లోకేష్‌కు బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే, చరిత్ర ను పరిశీలిస్తే చంద్రబాబు ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదు. కింగ్ మేకర్‌గా తనకున్న లోక్ సభ ఎంపీల బలాన్ని ఎప్పుడూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఉపయోగించారు తప్ప, తన సొంత పదవుల కోసం వాడలేదు. 1990లలోనే ప్రధాని పదవినే కాదనుకున్న ఆయన కు, ఇప్పుడు కేంద్ర మంత్రి పదవులపై ఆసక్తి ఉంటుందనుకోవడం పొరపాటే అవుతుందని టీడీపీ వర్గాలంటున్నాయి నిజానికి టీడీపీలో చంద్రబాబు తర్వాత వారసుడిగా లోకేష్ నాయకత్వంపై ఎవరికీ సందేహాలు లేవు. కానీ అది ఎప్పుడు జరగాలి? ఎలా జరగాలి? అనే దానికి కాలమే సమాధానం చెబుతుంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చ లన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న గాసిప్స్ మాత్రమే. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు పాలనపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంది కాబట్టి, లోకేష్ పట్టాభిషేకం అనే అంశం ప్రస్తుతానికి కార్యరూ పం దాల్చడం అసాధ్యమని టీడీపీ వర్గాలు క్లారిటీ ఇస్తున్నాయి.

# మియాపూర్ మక్తలో విషాదం

## ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య

హైదరాబాద్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)



మియాపూర్ మక్త ప్రాంతంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. 20 ఏళ్ల యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన యువతి సోను భాయ్, మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్లో పనిచేస్తూ, అక్కడే అద్దెకు తీసుకున్న 2 దీఎఖ ఫ్లాట్లో నివాసం ఉంటున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా ప్రేమ వ్యవహారం కొనసాగుతున్న నేపథ్యంలో, నిన్న రాత్రి ఆమె నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సహచరులు గుర్తించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# బెజవాడలో కొత్త ఎలివేటెడ్ ఫ్లై ఓవర్

విజయవాడ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

విజయవాడ నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడనుంది. ఈ మేరకు కొత్త ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మించేందుకు ఏపీ ప్రభుత్వం రెడీ అయింది. హైదరాబాద్-మచిలీపట్నం జాతీయ రహదారిలో విజయవాడ నగర పరిధిలో ఉన్నంత మేరకు.. ఆ మార్గంలో ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మించే ప్రతిపాదనను సర్కార్ పరిశీలిస్తోంది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోని రాజీవ్ పార్క్ వద్ద కనకదుర్గ ఫ్లైఓవర్ నుంచి మట్నదలుకొని మచిలీపట్నం వైపు వెళ్లే మార్గంలోని గంగూరు కూడలి వరకు మట్నత్తంగా 14 కి.మీ. మేర ఈ పైవంతెన నిర్మించాలని భావిస్తున్నారు. ఆరు వరుసలతో నిర్మించే ఫ్లై ఓవర్ కారణంగా హైవేలో ప్రయాణించే వారికి ఏ ఆటంకాలూ ఉండవని, విజయవాడ నగర ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడుతుందని అధికారులు యోచిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ఎలా చేపట్టవచ్చన్న భిన్న ప్రణాళికలపై ఢిల్లీ స్థాయిలో ఎన్‌హెచ్ఏఐ అధికారులు చర్చిస్తున్నారు.హైదరాబాద్-విజయవాడ- మచిలీపట్నం హైవే-65పై విజయవాడ పరిధిలో ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, భవానీపురం, కనకదుర్గ ఫ్లైఓవర్, కృష్ణలంక, వారధి జంక్షన్, బెంజ్ సర్కిల్, ఆటోనగర్ గేట్, కానూరు, పోరంకి, పెనమలూరు మీదుగా ఈ ఫ్లై ఓవర్ నిర్మించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ మధ్య ఎన్‌హెచ్-65ను నాలుగు నుంచి ఆరు వరుసలుగా విస్తరించేందుకు ప్రాజెక్ట్ చేపట్టారు. దీన్ని గొల్లపూడి వద్ద విజయవాడ బైపాస్ క్రాస్ అయ్యే పాయింట్ వరకే విస్తరించాలని ముందుగా భావించారు. ఆ తర్వాతా రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు భవానీపురం వద్ద కనకదుర్గ ఫ్లైఓవర్ దాకా విస్తరించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఒప్పుకుంది. ఈ మేరకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. విజయవాడ-మచిలీపట్నం హైవేను ఆరు వరుసలుగా విస్తరించే ప్రాజెక్ట్ కూడా చేపడుతున్నారు. విజయవాడ నగర పరిధిలో కనకదుర్గ ఫ్లైఓవర్ తర్వాతి నుంచి కృష్ణలంక, వారధి జంక్షన్, స్క్రూబ్రిడ్జి, బెంజ్ సర్కిల్, కానూరు, పోరంకి, పెనమలూరు, గంగూరు, కంకిపాడు మీదుగా దావులూరు టోల్‌ప్లాజా వరకు నాలుగు వరుసలుగానే ఈ రహదారి మిగిలిపోనుంది. వాహన రద్దీ ఎక్కువగా ఉండే విజయవాడ నగరం మధ్యలో నాలుగు వరుసలుగా మిగిలిపోతే ఎలాగన్న ప్రశ్న తలెత్తింది. దీనికి విజయవాడలో ఆరు వరుసలతో ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మించడమే పరిష్కారమన్న అంచనాకు అధికారులు వచ్చారు. తద్వారా కనకదుర్గ ఫ్లైఓవర్ నుంచి గంగూరు కూడలి వరకు ఆరు వరుసలతో ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

# గ్రామపంచాయితీలకు ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ఆదాయాలు

విజయవాడ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

గ్రామ పంచాయితీల ఆర్థిక ఇబ్బందులను దూరం చేసేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ , బీపీఎస్ పథకాల ద్వారా వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయితీలకు వాటా ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు 50 శాతం,, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం, ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగానికి 20 శాతం నిధులు చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. ఈ కొత్త విధానంతో గ్రామ పంచాయితీలకు నిధుల కొరత తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు మంచి రోజులు రానున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయితీలతో పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు గానూ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త విధానం కింద గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల కింద సమీకరించిన ఆదాయంలో సగం వాటాను పొందుతాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం ఆదాయాన్ని కేటాయిస్తారు. మిగిలిన 20 శాతం రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగానికి వెళ్తుంది. చాలా వరకూ గ్రామ పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. ఈ విధానం ప్రకారం వాటికి కావాల్సిన నిధులు అందజేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.స్థానిక సంస్థల సాధికారత విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఈ నిర్ణయం తెలియజేస్తోందని ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ విధానం ప్రకారం క్రమబద్ధీకరణ పథకాల ద్వారా సమీకరించిన నిధులను తిరిగి అదే ప్రాంత అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టనున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీలకు సగం ఆదాయం కేటాయించడం ద్వారా, ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస అవసరాలైన పనులకు కూడా నిధులు లేక పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అనేక గ్రామ పంచాయతీలు సాధారణ పారిశుధ్య పనులను కూడా చేపట్టలేకపోతున్నాయి. ఎక్కువగా ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లపై ఆధారపడతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నా=నా, దీూా ఆదాయాలు స్థిరంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. గ్రామ పంచాయతీలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. రెగ్యులరైజేషన్ పథకాల ద్వారా సేకరించిన నిధులను స్థానికంగానే ఖర్చు చేయనున్న నేపథ్యంలో ఎక్కువ మంది తమ ఆస్తుల రెగ్యులరైజేషన్ కోసం ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏపీ పేరు మార్పు రచ్చ...

కాకినాడ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రం పేరును మార్చిన సంగతి తెలిసిందే. అక్కడి ప్రజల కోరిక మేరకు కేరళం అని పేరు మార్చారు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ పేరును కూడా మార్చాలని డిమాండ్ మొదలైంది. గతంలో ఆంధ్ర రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ గా అవతరించింది. తరువాత తెలుగు నాడుగా మార్చాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు కేరళ పేరు మార్పుతో తెలుగు నాడుగా ఏపీని మార్చాలన్న వాదన వినిపిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ పేరు మార్పును ఊరుకోమని మరో వర్గం హెచ్చరిస్తోంది. అయితే తాజాగా ఈ తేనె తుట్టను కదిపారు ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు. గతంలో ఎన్టీ రామారావు ఉమ్మడి ఏపీని తెలుగు నాడుగా మార్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.ప్రముఖ ప్రవచన కర్తగా ఉన్నారు గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మికతతో పాటు చరిత్రను గుర్తుచేస్తూ ప్రవచనాలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో గతంలో ఏపీని తెలుగు నాడుగా మార్చేందుకు ఎన్టీఆర్ చేసిన ప్రయత్నాన్ని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ అనేది తెలుగు పదం కాదని.. ఆంధ్రప్రదేశ్ పేరులో తెలుగుదనం లేదు అని తేల్చేశారు. కేరళ వారికి ఉన్న పట్టుదల కూడా మనకు లేదని.. కేరళ ను కేరళంగా మార్చినట్టే.. ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగు నాడుగా మార్చాలని గరికపాటి కోరారు. దీంతో ఆంధ్ర ప్రదేశ్ పేరు మార్పు పై చర్చ మొదలైంది. ఇదే అంశంపై భువనేశ్వరి పీఠాధిపతి స్వామి కమలానంద భారతి స్పందించారు. ఈ కొత్త చర్చ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే తెలుగు కాదా? రామాయణ కాలం నుంచి ఆంధ్రా అనే పదం ఉందంటూ ఆయన గరికపాటికి కౌంటర్ ఇచ్చారు. అడిగేవాళ్లు లేరని అధిక ప్రసంగాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతటితో ఆగకుండా వింత పోకడలు, ఇంత ఆలోచనలు మంచిది కాదని.. తెలుగు నాడు అని మార్చినా ఎటువంటి సెంటిమెంటు ఉండదని.. ఇలాంటి మేధావులే ఏపీకి మద్రాస్ రాకుండా చేశారని విమర్శించారు. గరికపాటి తెలంగాణలో స్థిరపడ్డారని.. మా బ్రతుకులు ఎలా ఉండాలో మాకు తెలుసు అంటూ చురకలు అంటించారు. ఆంధ్రప్రదేశ్ పేరును తెలుగునాడుగా మార్చాలనే ఆలోచన ఇప్పటిది కాదు. దీనికి దశాబ్దాల చరిత్ర ఉంది. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం అనే నినాదాన్ని ఎత్తుకున్నారు. ఆయన హయాంలోనే రాష్ట్రాన్ని తెలుగునాడుగా మార్చాలనే బలమైన ప్రతిపాదన వచ్చింది. అసెంబ్లీలో కూడా దీనిపై చర్చలు జరిగాయి. కానీ అప్పట్లో రాజకీయ పరిణామాలు, రాజ్యాంగపరమైన ఇబ్బందుల వల్ల అది కార్యరూపం దాల్చలేదు.ఇప్పుడు వీరి మధ్య జరిగిన వ్యాఖ్యలు కలకలం రేపాయి.మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయి 1953లో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అప్పట్లో దీనిని ఆంధ్ర అని మాత్రమే పిలిచేవారు. 1956లో హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలు కలిసిన తర్వాత, ఉమ్మడి రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ అని పేరు పెట్టారు. అప్పుడే కొందరు మేధావులు తెలుగునాడు పేరును సూచించినా, ఆనాడు ఆంధ్ర అనే పదానికే మొగ్గు చూపారు.

దాదాపు 2000 ఏళ్ల చరిత్ర ఈ పదానికి ఉంది. అందుకే దీనిని మార్చడం అంటే చరిత్రను చెరపడమే అని కమలానంద భారతి వంటి పండితుల వాదన. ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరు మార్చాలంటే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలి. అనంతరం పార్లమెంటు ఆమోదంతో రాష్ట్రపతి సంతకం చేయాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పేరు మార్పు అనేది కేవలం భావోద్వేగపూరితమైన అంశం మాత్రమే కాదు, అది తెలుగు వారి అస్తిత్వానికి సంబంధించిన చర్చ. ఒకవైపు పురాణ కాలం నాటి ఆంధ్ర పదాన్ని గౌరవించే వారు, మరోవైపు భాషా గుర్తింపు కోసం తెలుగునాడు కావాలనే వారు -- ఈ ఇద్దరి మధ్య జరుగుతున్న ఈ పోరు ప్రస్తుతం ఏపీ రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో కాక రేపుతోంది. ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

# జడ్చర్ల ఆసుపత్రి ఘటన.. ఇద్దరిపై వేటు

జడ్చర్ల, మార్చి 3 (వార్తా వేదిక సూర్య)

జడ్చర్ల ఏరియా హాస్పిటల్లో జరిగిన ఘటనపై హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి ఆదేశాలతో హాస్పటల్ ను వైద్య విధాన పరిషత్ కమిషనర్, డాక్టర్ అజయ్ సందర్శించారు. మృతుని కుటుంబ సభ్యులు, పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు, డాక్టర్లు, హాస్పిటల్ స్టాఫ్ నుంచి వివరాలు కమీషనర్ సేకరించారు. విధుల్లో నిర్లక్షం వహించి, ఘటనకు కారకులైన హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ చంద్రకళ, డ్యూటీ ఆర్ఎంవో డాక్టర్ హరినాథ్, డ్యూటీ మెడికల్ ఆఫీసర్ మునీషా, మార్చురీ సపోర్టింగ్ స్టాఫ్ (వీచీూ) రవిప్రకాశ్లను సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అజయ్ కుమార్ తెలిపారు.





# సంపూర్ణ చంద్రగ్రహణం.. యాదగిరిగుట్ట నరసింహా స్వామి ఆలయం మూసివేత

**యాదగిరిగుట్ట, మార్చి 3 (వార్త వేదిక సూర్య ) :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సిం హస్వామి వారి ఆలయంతో పాటు ఆలయ అను బంధ ఆలయమైన శ్రీ పాత గుట్ట లక్ష్మీనరసి ంహస్వా మి వారి ఆలయాన్ని మంగళవారం సంపూర్ణ చం ద్రగ్రహణం సందర్భంగా ఉదయం ఏడు గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు,అధికారులు ఆలయాన్ని మూసివేశారు. చంద్ర గ్రహణం కారణంగా ఉదయం 3 గంటలకే ఆలయాన్ని తెరచి స్వామివారికి సుప్రభాతం బాలభాగం, ఆరగింపు, నిజాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించి ఉదయం 5:45 గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకు భక్తులకు దర్శనాలు అనుమతించి అనంతరం ఆలయా న్ని మూసివేశారు. మరుసటి రోజు బుధవారం ఉ దయం 3 గంటల నుండి 5:45 గంటల వరకు గ్రహణ దోష పరిహారార్థం ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ పూజలు నిర్వహించనున్నారు. అనంతరం 5:30 గంటల నుండి 6:00 వరకు సుప్రభాతం తిరువారాధన బాల భోగం నిజాభిషేకం సహస్ర నామార్చన నిర్వహించనున్నారు. ఉదయం 8:45 గంటల నుండి స్వామివారి దర్శనాలు ప్రారంభిం చను న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్ర ధాన అర్చకులు సురేంద్ర చార్యులు, ఉప ప్రధానా ర్చకులు మాధవా చార్యులు, మంగళగిరి నరసింహ మూర్తి, సత్యమాచా ర్యులు, నరేష్ కుమార్ చార్యులు, అరుణ్ కుమార్ చార్యులు, భరత్ కుమార్ చార్యులు, శ్రీనాథ్ చార్యులు, ఆదిత్యాచార్యులు, ఏఈఓ గజవెల్లి రఘు, సూపర్డెంట్ సీతారాం,ఇన్చార్జ్ వెంకటేష్, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది పాండు, సూరి నాయ క్,వీరేష్,దేవస్థాన సిబ్బంది దయానంద్, నగేష్, ఆంజనేయులు,గణేష్ హోంగార్డు శేఖర్, సురక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చూసి ఉరువలేక పాలకవర్గ పై తప్పుడు ఆరోపణలు

**సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ దెయ్యాల కృష్ణవేణి శ్రీను**

**మహేశ్వరం మార్చ్ 3 వార్త వేదిక సూర్య :** మహే శ్వరం మండలం సిరిగిరిపురశీ గ్రామశీ లో జరుగు తున్న అటువంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వ లేక, ఈర్ష్యతో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పం చ్, వార్డు సభ్యుడి గా కూడా పోటీ చేసి రెండి ంటిలో చిత్తుగా ఓడిపోయిన ఇంకా బుద్ధి రాని మాజీ సర్పంచ్ కాసుల సురేష్, గ్రామ పంచాయతీ పాలకవర్గం అయిన సర్పంచ్ దయ్యాల కృష్ణవేణిశ్రీను, వార్డు సభ్యు లపై అసత్య పిర్యాదులు చేస్తూ, పాత ఫోటోలు,అట్టి పిర్యా దుల పత్రాలను సోషల్ మీడియాలో పోస్టులు పెట్టు కుంటూ పత్రికలలో వేయిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నాడు. మాజీ సర్పంచ్ కాసుల సురేష్ సర్పంచ్,వార్డు సభ్యుడిగా ఓడి పోయినప్పటికీ నుండి మతిస్థిమితం లేకుండా పిచ్చోడిలా ప్రవర్తి స్తున్నాడు. పనిగట్టుకొని గ్రామ ,మండల పరిధిలో పిర్యాదులు చేసినప్పటికీ మండల అధికారులు అవి నిరాధారమైన ఆరోపణలు అని తేల్చడం తో చేసే ది ఏమి లేక మరో సారి వెకిలి ప్రయత్నాశీ గా మానసిక స్థితి బాగాలేక, పనిపాటలేకుండా ఓడిపోయిన అక్కసుతో ప్రజా తీర్పుకి గౌరవం ఇవ్వకుండా ఇంకా తానే సర్పంచ్ ను అని చెప్పుకు తిరుగుతూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసుకుంటూ పిచ్చోడిలా వ్యవహరిస్తున్నారు. ప్రజావాణి లో నిరాధారమైన పిర్యాదు చేస్తూ అధికారుల విలువైన సమయాన్ని వృధా చేస్తూ,పాలక వర్గం పై బురద చల్లాలని, అభివృద్ధి కి ఆటకం కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదని సిరిగిరిపురం గ్రామ ప్రజల తరుపున మరోసారి హెచ్చరిస్తూ... పత్రిక మిత్రుల ద్వారా ఈ క్రింది ఆరోపణలకు వాస్తవ సమాచారం తెలియజేస్తున్నాం..

**పల్లె పకృతి వనం చెట్లు కొట్టివేశారు అని ఆరోపణ..**

–గ్రామ పంచాయతీ భవనం పక్కన గల పల్లెపక్రుతి వనం ముందు కాలి స్థలం లో కొన్ని ఎండిపోయిన చెట్లని అన్ని అనుమతులు తీసుకొని తొలగించి గ్రామ యువత కోసం ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్, వాలీ బాల్ కోర్టు షటిల్ కోర్టు పనులని ప్రారంభించటం జరిగింది, దానికి సంబంధించిన అట్టి మొక్కల ఫోటోలు అను మతుల పత్రాలను పత్రిక మిత్రులకి అందజేస్తున్నాం..

**గ్రామ పంచాయతీ పరిధి లో శ్మశాన వాటిక కబ్జా అంటూ ఆరోపణ.**

–గ్రామము లో ఎంట్రీ పాయింట్,గ్రామ నీటి సరఫరా బోర్ల పరిసరాలు శ్మశానవాటిక కి వెళ్ళే దారిలో చేతవే యకుండా క్లీన్ చేయించడం జరిగింది



.రోడ్డు పై చెత్తా అంటూ చెత్త ఆరోపణ,లేని చెత్తను రోడ్డు పై వేయించి ఫోటోలు తీసుకుని వాటిని ఫోటో ఫ్రేమ్లు చేసుకొని పిర్యాదులు చేస్తూ పనిగట్టుకొని బద్నాం చేయాలని చూస్తూశీడడం..

**వాటర్ ట్యాంకర్ ఆరోపణ.**

–గ్రామ పంచాయతీ కి నాసిరకం మెటల్ వాడిన నీటి ట్యాంకర్ ను తను సర్పంచ్ గా ఉన్నప్పుడు తీసుకుని కొన్ని రోజులకు అది పాడైతే ట్యాంకర్ ను మరమ్మతులకు పశీపితే వాడటం లేదని నిరాధార ఆరోపణలు చేస్తూఉండటం..గ్రామ పరిధిలో గల తను సర్పంచ్ ఉన్నపటి రోడ్డులను డ్రైనేజీ లను నాసిరకంగా వేయించి వాటిని మర్మతులు చేయక పోగ ఇప్పుడు మరమ్మతులు చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు .వడ్డేర నాయి బ్రాహ్మణుల శ్మశాన కబ్జా అనే ఆరోపణ.వడ్డెర బ్రాహ్మణ లకి సంబంధించిన శ్మశాన వాటికలకి అవి కబ్జా కి గురికాకుండా వారియొక్క అభ్యర్థన మేరకే చుట్టూ ప్రీకాస్ట్ కాంపౌండ్ వేయించటం , పరిసరాలు శుభ్రంగా చేయించటం జరిగింది.

# భువనగిరి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**హోలీ సంబరాలలో టిపిసిసి డెలిగేట్ నెంబర్ తంగేళ్లపల్లి రవి కుమార్**

**(యాదాద్రి భువనగి బ్యూరో ),మార్చి 3 వార్తా వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి పట్టణ జూనియర్ కళాశాల ఆవరణలో వాకర్స్ మధ్య జరిగిన సంబరాలలో టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ఆయనకు రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. రవికుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు పరిసర ప్రాంతాల ప్రజలకు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సవాల మధ్య హోలీ సంబరాలను జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రజల, అన్ని రాజకీయ పార్టీల నాయకుల, కౌన్సిలర్ల, విద్యావంతుల, ఉద్యోగుల, మేధావుల



సలహాల సూచనలతో సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పట్టణ అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని హోలీ పర్వదిన సందర్భంగా ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. హోలీ సంబరాలలో వాకర్స్ సీనియర్ జర్నలిస్ట్ సొల్లేటి గోవర్ధన చారి, వ్యాపారవేత్త సోమ రాము,



బాలరాజు, ప్రసాద్, తునికి విజయ్ కుమార్, బెండ ఆంజనేయులు, దుర్గేష్, జిమ్ము, నర్సింగ్, అడ్వకేట్ శంకర్ గౌడ్, కొత్త బాలరాజు, ప్రభాకర్, శ్రీధర్, కృష్ణ యాదవ్, కైరం కొండ రాజు, రెడ్డి, ఇనబోయిన జహంగీర్, శివ హోటల్ శ్రీనివాస్ శెట్టి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాల భారతిలో ఘనంగా 35వ వార్షికోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 03 (వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీ లోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వారి విశాల భారతి హైస్కూల్లో సోమవారము సాయంత్రం 35 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ వార్షికోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకర్షించాయి, విద్యార్థిని విద్యార్థులు తమ కళాభివృద్ధి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ కే నరేష్ కుమార్, డి ఆర్ డి ఓ సైంటిస్ట్ టీ విక్రమ్, బాసర త్రిబుల్ ఐటీ హెచ్వోడి డాక్టర్ కె మహేష్ కుమార్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ శశికాంత్, ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ఉ ద్దేశించి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అందుకు పేదరికం అడ్డు రాదని, ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. అనంతరం ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాల భారతి హై స్కూల్ వ్యవస్థాపకులు కందుల మల్లారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్



వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని,




విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.









## శ్రీ రామలింగేశ్వర స్వామిని శేష వాహనంపై ఊరేగింపు



**మోత్కూరు, మార్చి 03 (వార్త వేదిక సూర్య):** స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి రామలింగేశ్వర స్వామిని శేష వాహనంపై ఊరేగింపును అంతంత్య వైభవంగా దేవాలయం నుండి శ్రీకాంత్ చౌరస్తా, పాత బస్టాండ్, ఎస్.బి.ఐ. బ్యాంక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హారతులు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, సూధగాని కిష్టయ్య బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య గోడిశాల శ్రీనివాస్ , పాలోజు శేఖరా చారి, బందెల రవి, గుణగంటి శ్రీధర్, బీను యాదగిరి, బుర్ర నర్సయ్య, మొరిగాల రాజయ్య, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడెం గ్రామంలో ఘనంగా హోలీ సంబరాలు




**చౌటుప్పల్,మార్చి 03 (వార్త వేదిక సూర్య):** మున్సిపాలిటీ 3వ వార్డు లింగోజిగూడెం గ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా, ప్రజలు కులమతాలకు అతీతంగా ఆనందంగా రంగులు చల్లుకున్నారు.గ్రామంలో హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి. చిన్నా, పెద్దా అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకుంటున్నారు బి.యన్.రెడ్డి చూసిన మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బండమీది మల్లేష్, పర్నె శివా రెడ్డి, మాందోరి సురేష్, బండమీది వెంకటేష్, నరేష్, నవీన్ యాదవ్, మహేష్, స్వామి, శంకర్, యాదయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## స్టీల్ బేసిన్‌లో రోకలి బండ నిలబడే

**మోత్కూరు, మార్చి 03 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో తొంట రాములు ఇంటి వద్ద మంగళవారం సాయంత్రం చంద్రగ్రహణం పడే సమయంలో సుమారు 6.45 గంటల ప్రాంతంలో స్టీల్ బేసిన్ లో నీళ్ళు పోసి రోకలిబండ పెట్టడంతో ఆ సమయంలో స్టీల్ బేసన్ పై నిటారుగా రోకలి బండ నిలబడింది. దీంతో చంద్రగ్రహణం పడితే రోకలి బండ నిలబడు తుం దా....పాతకాలపు పెద్దలు అనే సందేహాలకు నేడు నిరుపితమైంది. ఈ రోకలి బండ నిటారుగా నిలబడటంతో స్థానికులు ఆసక్తిగా తిలకించారు.



## రాణి రుద్రమదేవి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు



**చౌటుప్పల్ మార్చి 3 వార్తలు వేదిక సూర్య :** చౌటుప్పల పట్టణములోని రాణి రుద్రమదేవి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హోలీ పండుగను విద్యానగర్ కాలనీవాసులు ఉత్సవంతంగా జరుపుకున్నారు ఉదయం నుంచే రంగుల కేలి ప్రారంభమై చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా మహిళలు ఒకరిపై ఒకరు రంగులు వేసుకుంటూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు .ఈ హోలీ ఉత్సవాల్లో పాల్గొన్నవారు.రాణి రుద్రమదేవి కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత చొల్లేటి పద్మ కొత్త గొల్ల అరుణ పుట్ట రమణ మేఘన ప్రశాంతి అర్చన మాధవి మహా శ్రీ భువన శ్రీ శివ సాయి గణేష్ సహస్ర లోహిత,తదితరులు పాల్గొన్నారు.



## మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో వైస్ చైర్మెన్ కౌన్సిలర్లకు సన్మానం



**మోత్కూరు, మార్చి 03 (వార్త వేదిక సూర్య) :** మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ లో కీలక పాత్ర పోషిస్తూ ఇప్పటివరకు సామాజిక సేవకులుగా భాగస్వాములై, ప్రస్తుతం మున్సిపల్ లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికను పురస్కరించుకొని మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న,,కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న,,పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, గనగాని శైలజ నర్సయ్య గౌడ్ లను మంగళవారం స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో శాలువాలతో సన్మానించి,,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ లు ధబ్బేటి సోంబాబు,గంధం శ్రీనివాస్ రావు లు మాట్లాడుతూ గత 6 ఏండ్లుగా మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ లో కీలక పాత్ర పోషిస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లు గా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని, ప్రజా సేవలో నిరంతరం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ వాట్సప్ గ్రూప్ సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమై ,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ సేవా కార్యక్రమాల్లో తాము పాల్గొనడం తమకు సామాజిక స్ఫూర్తినిచ్చిందన్నారు. . భవిష్యత్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మొగుల్లపల్లి సోమయ్య,ప్రతినిధులు బద్ధం నాగార్జున రెడ్డి, మర్రి జయశ్రీ,గుజ్జ నరేశ్,కోమటి జనార్దన్, లెనిన్,బద్ధిశెట్టి సంతోష్,సోమనర్సయ్య, బందెల రవి, సీనియర్ జర్నలిస్టులు ఎస్ ఎన్ చారి,కాయితాల నర్సిరెడ్డి, మోత్కూర్ ప్రదీప్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసేవే నా జీవిత లక్ష్యం : మల్లం



**వలిగొండ: మార్చి 3 (వార్తా వేదిక సూర్య) :** పార్టీల కతీతంగా వెలువర్తి గ్రామసేవే నా జీవిత లక్ష్యం అని మాజీ గ్రామ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని, పార్టీలలో ఉండడం వలన గ్రామాభివృద్ధి కి పూర్తి సమయం కేటాయించలేక పోతున్నానని, నేటి నుండి వెలువర్తి గ్రామ అభివృద్ధి నా జీవిత లక్ష్యంగా గ్రామంలోని ప్రజలందరి సలహాలతో కృషి చేస్తానని, గ్రామంలోని నాయకులు అందరు పార్టీలకతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలోని గ్రూపు రాజకీయాలతో గ్రామాభివృద్ధి సాధ్యపడదని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని, నేటి నుండి పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలియజేశారు.

## ఘనంగా దామోదర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**మహేశ్వరం మార్చి 3 వార్తా వేదిక సూర్య :**రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గగన్ పహాడ్ లో తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి. దామోదర్ గౌడ్, పుట్టినరోజు వేడుకల జరిగాయి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పి రాజు గౌడ్. రాష్ట్ర కార్యదర్శి నర్సింగ్ రావు రాష్ట్ర కోశాధికారి మోహన్. ఆంజనే యులు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్. వెంకటేష్ గౌడ్. మహేశ్వరం మండల ముదిరాజ్ సంఘం నాయకులు గదగుడి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు గద గూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. అనంతుల భాస్కర్ రెడ్డి. గడ్డం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

**మహేశ్వరం, మార్చి 3 వార్తా వేదిక సూర్య :** మహేశ్వరం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలుమంగళవారం ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ. హోలీ భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను ఆచారాలను. ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాటలుగా నిలుస్తాయి. అలాంటి మానవత పండుగలో "హోలీ" ఒకటి సిసిర రుతువుకు వీడ్కోలు పలుకుతూ వసంతాన్ని ఆహ్వానించే ఈ రంగుల పండుగ భారతీయ జీవనశైలిలో ఆనందం ఐక్యత భక్తి అనే విలువలను సమగ్ర ప్రతిభావించిందని అన్నారు. అనంతరం వివిధ ప్రతినిధులు ఒకరి పై ఒకరు రంగులు చల్లుతూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఆగమయ్య, లాజర్, దేవేందర్ మాజీ అధ్యక్షుడు సంజీవ, చందు, సామయ్య , చంద్రశేఖర్ భాస్కర్, రాజు, దర్శన్, తదితరులు పాల్గొన్నారు.






**చౌటుప్పల్ లో ఘనంగా హోలీ సంబరాలు**

చౌటుప్పల్, మార్చి 03 (వార్త వేదిక సూర్య):

# శ్రీరామ లింగేశ్వర స్వామి కృపకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎంపీ చామల**

**మోత్కూరు, మార్చి 03 ( వార్త వేదిక సూర్య):** శ్రీ రామలింగేశ్వర స్వామి కృపకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భువనగిరి పార్ల మెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మం గళవారం స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం కళ్యా ణోత్సవానికి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలే కాకుండా ప్రతి ఒక్క రూ ఆధ్యా త్మికతను దైవభక్తి పెంపొందించుకోవాలన్నారు. పురోహి తులు పూర్ణ కుంభంతో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికారు. ఎంపి ఆ లయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ స్వయంగా స్వామి వారికి తలంబ్రాలు పోసి,పురోహితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అ నంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ చామలను పూ లమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వె ంకన్న గుప్తా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, బారాస జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుర్రం న ర్సింహ్మారెడ్డి, సంతోష్ రెడ్డి కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం



**రామన్నపేట, మార్చి 3 వార్తా వేదిక సూర్య :** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆవనగంటి గోపాల్ ట 60 ఊ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డి 10,000 రూపాయలు మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి ఈడెం రాధా శ్రీనివాస్ 5000 రూపాయలు అవనిగంటి గోపాల్ కుమారుడైన ఆమనగంటి మహేష్ కు ఆర్థిక సాయం అందజేసి గోపాల్ మృతదేహానికి నివాళలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ మరణించడం చాలా బాధాకరమని, ఆవనగంటి మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉ ంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, వార్డు సభ్యులు సండ్ల లింగయ్య మరియు పాశం సతీష్ రెడ్డి జింక శేఖర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 3 వార్తా వేదిక సూర్య :** పోలీస్ సంబరాలు బోనగిరి పట్టణంలో అంబరాన్ని అంటాయి. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపార వాణిజ్య సంస్థల వారు, పెద్దలు చిన్నలు ఈ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ క్యాంప్ ఆఫీసులో నాయకులు కార్యకర్తల మధ్య వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంశించారు. అనంతరం నాయకుల కార్యకర్తల తో కలిసి బైక్ నడుపుతూ ఎంజాయ్



చేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సంబరాల్లో టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతునకు ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హోలీ సంబరాలు జరుపుకుంటున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు శు భాకాంక్షలు వారి స్వగృహంలో హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# చిలుకూరులో ఘనంగా హోలీ సంబరాలు

**- హోలీ పండుగను గ్రామస్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని**

**- చెడు పై విజయం సాధించడానికి ప్రతీకగా భావిస్తారు**

**మొయినాబాద్ మున్సిపాలిటీ , మార్చి 03 ( వార్త వేదిక సూర్య):** వసంత రుతుకు స్వాగతం పలుకుతూ రంగుల హోలీ వేడుకలు మంగళవారం మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో చిన్నారులు, యువకులు అన్ని వర్గాల ప్రజలు వివిధ రంగులు చల్లుకొని ఒకరినొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా





మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ సుర క్షితమైన సహజ రంగులను వాడు రంగుల పండుగను జరుపుకోవాలని రసాయన రంగులను ఉపయోగించవద్దని గ్రామస్తులందరూ ప్రశాంత మైన వాతావరణంలో జరుపుకోవాలని హోలీ అంటే రంగుల పండగే కాదు. మనసుల మధ్య మరింత దగ్గర చేసే విధంగా ఉంటుం దన్నారు. చిన్న చిన్న అపార్థాలను మరిచి క్షమాపణలు అవకాశం ఈ హోలీ పండుగ గుర్తు చేస్తుందని. పేర్కొన్నారు. కామ దహనం. హోలీ పండుగ ఒకరోజు ముందు అర్ధరాత్రి సమయంలో గ్రామపం చాయతీ,బొడ్రాయి,



గానీ ప్రజలకు అనుకూలమైన వాతావరణంలో కామ దహనం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని చెడు పై విజయం సాధించడానికి ప్రతీకగా భావిస్తారు. అగ్ని చుట్టూ భక్తులు ప్రదక్షిణలు చేస్తారు. ఆటలు ఆడుతూ కామ దహనం చేస్తారు. ఈ హోలీ పండుగలో భాగంగా చిలుకూరులో గ్రామస్తులంతా కలిసిచిలుకూరులో గ్రామస్తులంతా కలిసి హనుమాన్ టెంపుల్ వద్ద సోమవారం అర్ధరాత్రి కామ దహనం చేశారు. మున్సిపల్ అయ్యాక చిలుకూరులో హోలీ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందనిరాంచందర్ ముదిరాజ్, కిరణ్, యాదగిరి, హోలీ పండుగలు గ్రామస్తులు చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన షేక్ జహీర్

- జర్నలిజం రంగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపు
- నిష్పక్షపాత వార్తల ప్రసారంలో ప్రత్యేక గుర్తింపు
- ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జహీర్ కీలక పాత్ర విశ్వసనీయ మీడియా సంస్థగా ప్రజల
- మీడియా వర్గాల ప్రశంసలు వెల్లువెత్తిన అవార్డు ప్రకటన
- లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం
- ఈ అవార్డు మా టీము దక్కిన గౌరవం : జహీర్ జర్నలిజం సేవలకు మరో మైలురాయి

**సూర్యాపేట, మార్చి 03 ( వార్త వేదిక సూర్య):** ప్రఖ్యాత మీడియా సంస్థ మీ వార్త ఛానల్ ఌ పేపర్ ప్రతిష్టాత్మకమైన ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఎంపిక కావడం మీడియా రంగంలో గర్వకారణంగా నిలిచింది. జ ర్నలిజంరంగంలో ఆయన చూపిన విశిష్ట ప్రతిధం నిబద్ధత, ప్రజా సమస్యలపై చూపిన చురుకైన స్పందన, నిష్పక్షపాత ధోరణి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని అవార్డు కమిటీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం జర్నలిజంలో ప్రత్యేక గుర్తింపు జహీర్, గారు గత కొన్నేళ్లుగా మీడియా రంగంలో విశేష సేవలు అందిస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంచారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, పేదల ఇబ్బందులు, విద్య వైద్యం, ఉపాధి వంటి కీలక అంశాలపై మీ వార్త పత్రిక ద్వారా పలు ప్రత్యేక కథనాలు ప్రసారం చేసి సమాజంలో చైతన్యం తీసుకొచ్చారు. నిజాయితీ, పారదర్శకత, సమగ్రత అనే విలువలను ఆచరణలో పెట్టి వార్తలను అందించడం 99 రాయరత్వంలో మీ వార్త పత్రిక మన్ననలు పొందింది. అవార్డు కార్యక్రమం ఘనంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మీడియా రంగ ప్రముఖుల సమక్షంలో నిర్వహించమన్న అవార్డు ప్రదాన కార్యక్రమంలో జహీర్, ఈ గౌరవాన్ని స్వీకరించనున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల అభ్యర్థనలను అధి కారుల దృష్టికి ఆవార్డు నా వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, నూ మొత్తం టీమ్కు దక్కిన గుర్తింపు ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత వార్తల ను అందించడం మా ధ్యే యం. ఈ పురస్కారం మా భాధ్యతను మరింత పెంచి ంది." అని తెలిపారు.



అతను తన సహచర జర్నలిస్టులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలి యజేశారు. సమాజ సమ స్యలపై నిరంతర పోరాటం జహీర్, గారు కేవలం వార్తల ప్రసారానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తున్నారు. పలు సామాజిక తీసుకెళ్లడం. అన్యాయాలపై గళమెత్తడం వంటి కార్యక్రమాల ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపుపొందారు. మీడియా వర్గాలు ఆయన సేవలను కొనియాడుతూ, "ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టుగా అభివర్ణించాయి. మరో మైలురాయి ఈ ఉత్తమ జర్నలిస్టు అవార్డు పాషా గారి మీడియా




ప్రయాణంలో మరో మైలురాయిగా నిలవనుంది.. విశ్వసనీయతను పెంపొందించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం భవిష్యత్తులో కూడా అదే విబద్ధతతో ప్రజాసేవ కొనసాగిస్తానని ఆయన సంకల్పం వ్యక్తం చేశారు. షేక్ జహీర్ ,కుటుంబానికి ఈ అవార్డు గర్వకారణంగా మారింది. మీడియా రంగంలో నిష్పక్షపాత ధోరణితో ముందుకు సాగుతున్న జహీర్ ,గారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com